నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శుక్రవారం 1 -3-2024
పేజీలు 12



నారా భువనేశ్వరికి

## కూండ్రంలో జన నీరాజనం

### హారతులిచ్చి, స్వాగతం పలికిన తెలుగు మహిళలు

**అనకాపల్లి, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టిఆర్ కూతురు నారా భువనే శ్వరికి అనకాపల్లి మండలం కూండ్రంలో తెలుగు మహిళలు ఘన స్వాగతం పలికారు. జీ భీమవరం పర్యటనకు వెళ్తున్న సమయంలో మార్గ మధ్యంలోని కూండ్రం గ్రామంలో భారీగా మహిళలు చేరి హారతులతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ కూటమిలో భాగంగా అనకాపల్లి టీడీపి మిగతా 2లో

## ఆస్తి, వీఎల్‌టీ పన్నుపై వడ్డీ మాఫీ

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:** ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీని మాఫీ చేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఐదేళ్లగా ఈ సడలింపు లేదు. దీంతో మార్చి 31వరకు చెల్లించే ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలపై వడ్డీని మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఉత్తర్వులు పంపించింది. వాస్తవానికి ఏడాదికి రెండు మార్లు చొప్పున పన్నులు మిగతా 2లో

## సీఆర్‌జెడ్ అనుమతులతోనే

# రుషికొండపై నిర్మాణాలు

### త్వరలో సీఎం ఇక్కడి నుంచే కార్యకలపాలు ప్రారంభిస్తారు-ఏడు భవనాల్ని ప్రారంభించిన పర్యాటక మంత్రి రోజా-విశాఖలో టూరిజం సర్క్యూట్ బస్సులు ప్రారంభం





**విశాఖపట్నం, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:** సీఆర్‌జెడ్‌తో పాటు అన్ని అనుమతులతోనే రుషికొండపై 2021లో నిర్మాణాలు ప్రారంభించామని ఏపీ పర్యాటక మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు. రుషికొండపై నిర్మించిన ఏడు పర్యాటక భవనాల్ని ఆమె గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రోజా మాట్లా డుతూ విశాఖలో గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడున్న మిగతా 2లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

### ఆందోళనలో హాల్ టికెట్లు అందని విద్యార్థులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్ :** ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచీ ప్రారంభం కానున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలతో ఈ విద్యా సంవత్సర పరీక్షల సీజన్ ప్రారంభం కానుంది. మార్చి రెండవ తేది నుండి ఇంటర్ రెండవ సంవత్సర పరిక్షలు ప్రారంభమవుతాయి. ఇప్పటికే పరిక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై జిల్లా అధికార యంత్రాంగం సమీక్షలు పూర్తి చేసింది. పలు కాలేజీలలో విధ్యార్ధులు చెల్లించాల్సిన ఫీజులు చెల్లించక పోవటంతో వారి హాల్ టికెట్ ఇవ్వకపోవటంతో విధ్యార్థులతో పాటు తల్లిదం డ్రులలో ఆందోళనలో ఉన్నారు. విద్యాశాఖ అధికారుల మాటలు కేవలం మిగతా 2లో

## లోకంపై ధిక్కార స్వరం

### సొంత పార్టీలోనే అసమ్మతి

### బీసీ ఓట్లు ఉంటే.. ఓసీ అభ్యర్థికి టిక్కెట్టా !

### మండిపడుతున్న జనసేన నేతలు

### లోకం మాధవి టిక్కెట్‌కే ఎసరు తెస్తాయా?



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి లో కం మాధవి పై ధిక్కారస్వరం మొదలైంది. అది కూడా స్వంత పార్టీ నుంచే ధిక్కార స్వరం మిగతా 2లో

## గెలుపే ధ్యేయంగా పనిచేయండి

### - సోషల్ మీడియా కార్యకర్తలకు మంత్రి ధర్మాన పిలుపు

### - ఆత్మీయ సమావేశంలో దిశా నిర్దేశం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:** సన్ రైజ్ ఫంక్షన్ హాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పనిచేస్తున్న సోషల్ మీడియా విభాగ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి ధర్మాన మిగతా 2లో

## లీగల్ మెట్రాలజీ విస్తృత దాడులు

### - 24 కేసులు కేసులు నమోదు



2 లో

## ఫార్మా కంపెనీల నుంచి

## బలవంతపు వసూళ్లు

### బ్లాక్ మెయిలింగ్ జరుగుతున్నాయనే ఆరోపణలు

### రాజకీయ నాయకులకు అడ్డాగా ఫార్మా కంపెనీలు

2 లో

## ప్రజల బాగు కోసమే సచివాలయ వ్యవస్థ



### విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

**గుర్ల/విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్:** ప్రజల బాగోగులు చూడటానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి గ్రామం లోనే పదిమంది సచివాలయ కార్యదర్శులను అందుబాటులో ఉంచారని చెప్పారు. గుర్ల మిగతా 3లో



## సీఆర్‌జెడ్ అనుమతులతోనే రుషికొండపై నిర్మాణాలు

మొదటిపేజీ తరువాయి

హరిత రిసార్ట్ పాడుబడిపోవడంతో నూతన భవన నిర్మాణాలకు పర్యాటక శాఖ అధికారులు ప్రతిపాదించారని గుర్తు చేశారు. అందుకు సీఎం జగన్ అంగీకారం తెలపడంతో అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు, వసతులు కల్పించామన్నారు.

**అనుమతులతోనే ప్రారంభం**

ప్రభుత్వంపై గిట్టని వారు కోర్టులకెళ్తున్నారని, సీఆర్‌జెడ్ అనుమతులతోనే మళ్లీ భవనాల్ని అందుబాట్లోకి తెస్తామని రోజా తెల్పి చెప్పారు. త్రిమెన్ కమిటీ కూడా ఇక్కడ పర్యటించి పాలనా రాజధాని నేపథ్యంలో సీఎం క్యాంపు కార్యాలయం ఇక్కడే ఉంటే బాగుంటుందని తెల్పిందని రోజా స్పష్టం చేశారు. సీఎం జగన్ అదుకు ఆమోదిస్తే త్వరలోనే విశాఖ నుంచి కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్నారు. వరల్డ్ క్లాస్ టూరిజం ఇక్కడ లభ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నేత బొద్దెడ కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. అదే సమయంలో విశాఖ నుంచి ఏపీ టెంపుల్ టూరిజం ప్యాకేజీలో భాగంగా టూరిజం సర్క్యూట్ బస్సుల్ని కూడా రోజా ప్రారంభించారు. వాటి ప్రాధాన్యతను మీడియాకు తెలియజేశారు.

**గందరగోళం**

రుషికొండ నిర్మాణాల ప్రారంభోత్సవానికి సీఎం జగన్ విచ్చేస్తారని అంతా భావించారు. అయితే ఆ అంశం కోర్టుల్లో నడుస్తుండడంతో ప్రారంభోత్సవాన్ని మంత్రి రోజాకే పరిమితం చేశారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే రుషికొండ నిర్మాణాల ప్రారంభోత్సం నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మీడియాకు పూర్తిస్థాయిలో ఆహ్వానం అందలేదు. సుమారు రూ.500కోట్ల ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి ఇంత హడావుడేంటని ప్రజా సంఘాలు ఆక్షేపించాయి. ఇతరులెవర్నీ అనుతించకపోవడంపై మండిపడ్డాయి

## కూండ్రంలో జన నీరాజనం

మొదటిపేజీ తరువాయి



అభ్యర్థిగా పీలా గోవింద్ ను ప్రకటించాలని ఆమెను కోరారు. భారీ మెజార్టీతో గెలిపించుకునే భాధ్యత మాది అని, కూండ్రం గ్రామ టీడీపీ కంచుకోట అని ఈ సందర్భంగా తెలియజేసారు. గ్రామ సర్పంచ్ నందారపు లక్ష్మీ మాజీ ఎంపీటీసీ, గ్రామ టీడీపి నాయకులు నందారపు సూరిబాబు, ఎంపీటీసీ జెట్టి సత్యవతి, టీడీపి నాయకులు జెట్టి అప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎమ్ఎస్ఎన్, గ్రామ టీడీపి కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నియంత పాలనను బంగాళాఖాతంలో కలపాలి**

**రావికమతం** : రాష్ట్రంలో చివరి దశకు వచ్చిన నియంతపాలనను తెలుగుదేశం కుటుంబ సభ్యులు బంగాళాఖాతంలో కలిపేందుకు కంకణం కట్టుకోవాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మనస్థాపానికి గురై గుండెపోటుతో మరణించిన గంపవానిపాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి పెద్దమ్మ కుటుంబ సభ్యులను భువనేశ్వరి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఈ కుటుంబానికి 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయానికి సంబంధించి చెక్కును అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అధికార గర్వంతో గడచిన ఐదేళ్లుగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను జగన్ రెడ్డి అండతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నానా ఇబ్బందులు కు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని కన్నీరు పెట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏనాడో చచ్చిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేసేరు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా పదవి చేపడతేనే తెలుగుదేశం కుటుంబ సభ్యులకు రక్షణ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ దృష్ట్యా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేసి రానున్న ఎన్నికలలో టీడీపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంతకముందు గంపవానిపాలెం వచ్చిన భువనేశ్వరికి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, చోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త బత్తుల తాతయ్య బాబు, నియోజకవర్గ తెలుగు మహిళ కోట నిలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు తదితరులు ఘనంగా ఆహ్వానం పలికారు

## ఆస్తి, వీఎల్‌టీ పన్నుపై వడ్డీ మాఫీ

మొదటిపేజీ తరువాయి

వసూలు చేస్తుంది. గడువు తేదీ లోగా ఒక్కరోజు పన్ను చెల్లింపులో అలస్యమైనా 2శాతం వడ్డీ కట్టాల్సిందే. అయితే ప్రభుత్వం గురువారం తీసుకున్న నిర్ణయం కారణంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు భారీ ఆదాయం లభించనుంది. కాగా, ఈ వడ్డీ మాఫీతో జీవీఎంసీకి గణనీయమైనా ఆదాయం వస్తుందని అంచనా.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి

పేపర్లకు మాత్రమే పరిమితం అయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని వందలాది ప్రైవేట్ కాలేజీల్లో చదివిన విద్యార్థులందరికీ ఫీజులు బకాయిలు ఉన్నాయంటూ ఆయా యాజమాన్యాలు హాల్ టికెట్ల జారీని నిలిపివేసింది. మార్చి మొదటి వారంలో ఫీజు బకాయిలు చెల్లిస్తామన్నా ఆయా యాజమాన్యాలు కనికరించలేదు. తమకు జీతాలు నిలిపివేసిందంటూ నిస్సిగ్గుగా వాట్సాప్ మెసేజీలు చూపిస్తూ అందినంతా ఫీజులు లాక్కొనే యత్నం చేశారు. ప్రైవేట్ కాలేజీలన్నీ దాదాపుగా ఏ మాత్రం కనికరం లేకుండా వ్యవహరించిన సంఘటనలు నగరంలో కోకొల్లలు. కళాశాల నుంచి చేతికందని హాల్ టికెట్లు కారణంగా ఇంటర్ విద్యార్థులు భయాందోళనలో ఉన్నారు. హాల్ టికెట్లను నేరుగా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలు రాయొచ్చని ఇంటర్ మీడియట్ బోర్డు ప్రకటించినా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాత్రం హాల్ టికెట్ల విషయంలో గందరగోళంలోనే ఉన్నారు. చివరి నిమిషంలో ఇలా తమ ఆర్థిక లావాదేవీల కోసం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే కళాశాల యాజమాన్యాలపై చర్యలు ఒక్కసారి తీసుకుంటే మరే కళాశాల ఇలాంటి పనులు చేయదనేలా హెచ్చరికలు కనిపించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆయా కళాశాలలో చదివే విద్యార్థుల సంఖ్య, హాల్ టికెట్ తీసుకున్న వారి సంఖ్యలో తేడా క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలన చేస్తే ప్రైవేట్ కాలేజీల గుట్టురట్టు అవుతుందంటున్నారు.

## లోకం పై ధిక్కార స్వరం

మొదటిపేజీ తరువాయి

రావడం నెల్లిమర్ల నియోజకవర్గం లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలాల వారిగా సమావేశం ఏర్పాటు చేసుకుని అధిష్టానం తీరుపై గుర్రుగా ఉన్నారు. ఇప్పుడు నెల్లిమర్ల నియోజకవర్గ జనసైనికులు సైతం ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. దింతో లోకం మాధవి పై సొంత పార్టీ లోనే అసమ్మతి రాగం వినిపిస్తోంది. నెల్లిమర్ల నియోజకవర్గం బీసీ సామాజిక వర్గం, అందులో తూర్పు కాపులు అధికంగా ఉండే నియోజక వర్గం. అటువంటి నియోజకవర్గంలో మైనారిటీ ఓ. సీ. కులానికి చెందిన వ్యక్తులకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంపై జనసైనికులు మండి పడుతున్నారు. విజయనగరం జిల్లాలో బీసీలు ఎక్కువ గా ఉండే జిల్లా అని అటువంటి జిల్లాలో ఓ.సి కులానికి చెందిన మహిళ కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడం వల్ల ప్రత్యర్ధి పార్టీ ఈజీగా గెలిచే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో బీసీ కులానికి చెందిన వ్యక్తులకు టిక్కెట్ ఇస్తే గెలిపించి తీరుతామని చెబుతున్నారు. మంగళవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని మెసానిక్ టెంపుల్ లో నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం బీసీలకు టిక్కెట్ కేటాయించాలని లేదంటే ఆమెకు సహకరించేది లేదని ఖరఖండిగా చెప్పారు. దింతో ఇంతవరకు నెల్లిమర్ల నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగంగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఇండిపెండెంట్ గా పోటీ చేసి సత్తా చాటుతామని ప్రకటించారు .తెలుగుదేశం పార్టీకి తోడుగా జనసైనికులు కూడా ధిక్కార స్వరం కలపడంతో లోకం మాధవి అష్ట దిగ్బంధంలో చిక్కుకున్నట్లు అయ్యింది. నెల్లిమర్ల నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీ తో పాటు జనసైనికులు కూడా తొడవ్వడంతో ఏమి చేయాలో లోకం మాధవికి అర్థం కాని పరిస్థితి. నాలుగు మండలాల జనసేన సైనికులు కూడా లోలోపల పార్టీ అధిష్టానం పై మండి పడుతున్నారు. డబ్బులు ఉంటే టిక్కెట్ ఇచ్చేస్తారా.. సామాజిక సమీకరణాలు చూసుకొని ఇవ్వాలని హితవు పలుకుతున్నారు. దింతో లోకం మాధవికి టిక్కెట్ కూడా తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక వైపు తెలుగు దేశం పార్టీ నాయకులు జనసేన కి కేటాయించిన ఎమ్మెల్యే టిక్కెట్ ను క్యాన్సల్ చేసి టిడిపి కి ఇవ్వకపోతే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేస్తామని ప్రకటిస్తుంటే, మరొక వైపు జనసేన నేతలు సైతం ఓ. సీ. కులానికి చెందిన జనసేన అభ్యర్థిని మార్చి తూర్పు కాపు సామాజిక వర్గానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దింతో నెల్లిమర్ల నియోజకవర్గం లో తెలుగు దేశం జనసేన పార్టీ లో రాజకీయం రసవత్తరంగా మారిందనే చెప్పాలి. లోకం మాధవి టిక్కెట్ కే ఎసరు తెచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## గెలుపే ధ్యేయంగా పనిచేయండి



మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ..గడిచిన కొంత కాలం గా అందరూ బాధ్యత పని చేస్తున్నారు. మరో 40 రోజుల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరింత అంకిత భావంతో అందరూ పని చేయాలి అని చెప్పేందుకే ఈ సమావేశం. 40 ఏళ్ల రాజకీయం అనుభవంతో టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పే మాటలు వింటే ఆశ్చర్యం వేస్తోంది. కానీ ఇందుకు విరుద్ధంగా సీఎం జగన్ అమలు చేస్తున్న విధానాలు, ఆలోచనలు అన్నవి చాలా స్పష్టంగా ఉన్నాయి. ప్రజల స్థితి గతులు మార్చాలి అన్న తపనతో, వారి జీవన ప్రమాణాలు పెంచాలి అన్న తపనతో ఆయన పనిచేస్తున్నారు. అసలైన నాయకులు ఎవ్వరైనా ప్రజల కోసం పనిచేస్తారు. వారి సంక్షేమం కోసం పరితపిస్తారు. లక్ష్యం వైపు నడిపిస్తారు. ఇవన్నీ సీఎం జగన్ కు పుష్కలంగా ఉన్నాయి. మొదట్లో సీఎం జగన్ చేసిన పాలనాపర సంస్కరణలు వ్యతిరేకించారు. కానీ ఇవాళ వాటి ప్రతిఫలలు కనిపిస్తున్నప్పుడు హర్షిస్తున్నారు. దీంతో ప్రతిపక్ష నేతలు సైతం పునరాలోచనలో పడ్డారు. తమ గొంతుకలు మారుస్తున్నారు. గతంలో ఎక్కడికైనా, ఏ పని మీద వెళ్లినా లంచాలు తప్ప ఇంకేమీ ఉండేవి కావు. కులం, మతం, ప్రాంతం అన్నవి చూడకుండా అర్హులయిన వారికి అన్ని పథకాలూ అమలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. ఆ రోజు రాజధాని నిర్మాణం పేరిట సింగపూర్ నుంచి ఒక వ్యక్తిని తీసుకు వచ్చి జీ టు జీ అని దోపిడీ చేయాలి అని చూశారు. కానీ అవన్నీ అబద్దాలు అని తేలిపోయాయి. అవన్నీ వాస్తవానికి దూరంగా ఉన్న విషయాలు అని నిరూపణ అయింది. రాజధాని విషయంలో ఆ రోజు ప్రజలను మభ్యపెట్టారు. అలానే పాలన సంస్కరణలను కూడా కొనసాగించి మరిన్ని ఫలితాలు అందుకుంటాం. రానున్న కాలాన అంతా సమష్టిగా పనిచేయండి. పాలనలో జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రజలకు చేరవేయండి అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

## లీగల్ మెట్రాలజీ విస్తృత దాడులు

విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 29(మేజర్ న్యూస్)కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఉత్తరాంధ్ర జిల్లాల లీగల్ మెట్రాలజీ అధికారులు గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. నగరంలో జరిగిన ఈ దాడులను ప్రధానంగా రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ లో శీతల పానీయాలు మరియు ఇతర ఆహార పదార్థాలు అధిక ధరలకు అమ్ముతున్నట్లు గుర్తించి వారిపై కేసులను నమోదు చేశారు. అదేవిధంగా ఐరన్ అండ్ స్టీల్, రైస్ దుకాణాలపై దాడులు నిర్వహించి సీలు వెయ్యని కాటాల ద్వారా ఐరన్, బియ్యము అమ్మడంతో పాటు బియ్యం తూకంలో తేడాలు ఉన్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. దాడులు మొత్తంలో పెద తాడివాడలో గల ఓ ఐరన్ దుకాణంలో భారీగా తూకంలో తేడాలు గుర్తించారు. నగరంలో మెరుపు దాడులు నిర్వహించిన అధికారులు మొత్తం 24 కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలకు చెందిన లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ జి.రాజేష్ కుమార్, డిప్యూటీ కంట్రోలర్ బి మధుసూదన్ రెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్లు మరియు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

## ఫార్మా కంపెనీల నుంచి బలవంతపు వసూళ్లు



అచ్యుతాపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్:బీ అచ్యుతాపురం ఫార్మ సెజ్ నందు బలవంతపు వసూళ్లు ,బ్లాక్ మెయిలింగ్ లు జరుగుతున్నాయని ఆరోపణలపైన సిబిడి ప్రత్యేక బృందం ఇక్కడ సాక్షాధారాలను సేకరిస్తుంది. ముఖ్యమంత్రి పేషీ స్వయంగా సిబిడి బృందాన్ని పర్యవేక్షిస్తున్నారు. స్థానికంగా ఎలమంచిలి నియోజకవర్గమునకు చెందినఒక ప్రముఖ రాజకీయ పార్టీ నాయకుడు పైన ఎక్కువ ఆరోపణలు వచ్చాయి అని తెలుస్తుంది .కాల్ డేటా పరిశీలించడం ద్వారా ప్రాథమిక సాక్షాధారాలు కూడా లభ్యం అయినట్లు తెలుస్తుంది. ఈ నాయకుడి పైనే ఇంకా ఒక బ్యాంకు మేనేజరు, ఒక మహిళ ఉద్యోగి ని కూడా లొంగదీసుకొని మోసగించినట్లు ఆరోపణలు కూడా వెలుగులోకి వచ్చాయి. సున్నితమైన అంశము మరియు రాజకీయ నాయకులు వారు అవడం పైన,ఈ ఆరోపణలు వచ్చిన నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలియజేయవలసిందిగా ఉన్నతాధికారులను కోరినట్లు తెలుస్తుంది .దానికి అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని తెలుస్తుంది. త్వరలోనే ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలు బయటకు రానున్నాయని తెలుస్తుంది.

## ప్రజల బాగు కోసమే సచివాలయ వ్యవస్థ

**మొదటిపేజీ తరువాయి**

మండలం చింతపల్లి పేట, పాలవలసలో నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం ప్రారంభించాం ఈ సందర్భంగా చింతపల్లి పేట లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలకు వివిధ రకాల సేవలను అందించడానికి సుమారు 25 మంది ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు అందుబాటులో ఉంచారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం, వ్యవసాయాన్ని సుభిక్షం చేసేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అవినీతి రహితంగా, పారదర్శకంగా పాలన అందిస్తున్న ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. మంచి జరిగి ఉంటేనే తమకు అండగా నిలబడాలని ధైర్యంగా ప్రజలను అడగ గలిగే దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు. ఎన్నికల ముందు ఏమి చెప్పారో..అవన్నీ చేసి చూపించారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ నమ్మకానికి ప్రతిరూపమని, ఇచ్చిన మాటకు కట్టుబడిన గొప్ప నాయకుడిని కొనియాడారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో గ్రామాల స్వరూపాలు మారిపోయాయని అన్నారు. కోట్లాది రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగాయని చెప్పారు. పెద్ద ఎత్తున అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, పరిపాలన గ్రామ స్థాయిలో ప్రజలకు చేరడానికి సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఎంతో ముందుకు వెళ్ళామని చెప్పారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం అందుబాటులో ఉందన్నారు. ఎంపి బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ఒక్క చింతపల్లి పేట గ్రామానికే వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు రూ.14 కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో అమలు చేసిన సంస్కరణలు, పథకాలను వివరించారు. రైతులను ఎన్నో విధాలుగా ఆదుకున్నారని చెప్పారు. నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా పేదలకు రిజిస్టర్డ్ పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో బి.శాంతి, ఎంపిపి ప్రమీల, జెడ్పీటీసీ సీర అప్పలనాయుడు, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో వెంకటరమణ, పార్టీ నాయకులు కేవి సూర్యనారాయణ రాజు, జమ్ము స్వామినాయుడు, బంగారునాయుడు, అప్పలనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గల కణమం గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరం

,ఆనందపురం ఫిబ్రవరి 29మేజర్ న్యూస్ నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల యూనిట్ ఆద్వర్యంలో ఆనందపురం మండలం లో గల కణమం గ్రామం లో ప్రత్యేక సేవా శిభిరంచివరి రోజు గ్రామం లో గల ప్రభుత్వ స్కూల్ లో పిల్లలకు వివిధ ఆటల పోటీలు, రచన పోటీలు, నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా విచ్చేసిన కాణమం గ్రామ సర్పంచ్ అప్పల రాము మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు, గ్రామ నాయకులు పాల్గొని భాహుమతులు ప్రధానం చేశారు అలాగే ఈ కార్యక్రమంలో వల్ల కణమం గ్రామం లో సామాజిక అంశాలపై అవగాహన పెరిగింది అని తెలిపారు. అలాగే ఈ జాతీయ సేవా పథకం చివరి రోజు లొ భాగంగా స్కూల్ కి వాల్ గడియారం భాహుమతిగా అండచెయ్యటం దీనిలో భాగం గా 52 మంది స్టూడెంట్ వాలంటీర్స్ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పిల్లలు ఉత్సాహం గా సహకరించారు. ఈ సందర్భంగా గా ఎన్ ఎస్



ఆర్ ఐ టి కళాశాల యాజమాన్యాన్ని , ప్రిన్సిపల్ %ణతీ%. శంభు ప్రసాద్, డైరెక్టర్ రాజ మురగ దాస్, %చీూా్రూ% హరగోపాల్, పీడీ. దిల్లేశ్వర రావు మరియు విద్యార్థులు ని అభినందించేను

# ప్రజా పోరు యాత్ర -3



పాడేరు,ఫిబ్రవరి 29 :మేజర్ న్యూస్ :బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపుతో అరకు నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ప్రజా పోరు యాత్ర -2 విజయవంతం గా జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు, ప్రజా పోరు యాత్ర -3 ముగింపు సందర్బంగా గురువారం పెదగరువు జంక్షన్ నుంచి హుకుంపేట మండల కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, వైస్సార్సీపీ ప్రజా వైపల్యాలను ప్రజలకు తెలిపడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి కేటాయించిన నిధులు మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు, అనంతరం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే అరకు నియోజకవర్గం లో అధిక నిధులను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు, పర్యాటకంగా అభివృద్ధికి కూడ అత్యధిక అవకాశాలను కేంద్ర ప్రభుత్వం కల్పించిందని, అరకు రైల్వే స్టేషన్ అభివృద్ధికి 14 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు,ఇవే కాక గిరిజన విద్యాభి వృద్ధి కి ఏక లవ్య విద్యాలయాలను కూడ ఏర్పాటు చేసి ఉచిత నాణ్యమైన విద్యను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు, ఇవేకాక అనేక అభివృద్ధి పనుల్లో కేంద్రం చేయూత నిచ్చిందన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రావు, జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, నాయకులు సత్యవతి, గాసన్న, చిన తల్లి, సింహ చలం, రామయ్య, తమన్నా, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం



పాయకరావుపేట ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్:పాయకరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే.స్వప్న గురువారం మండలంలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలో మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ సంస్థల యొక్క వివరాలు సేకరించి వారి యొక్క పాన్ కార్డ్,ఆధార్ కార్డ్,బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ యాప్ లో అప్లోడ్ చేసే విధానం పై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు,ఎంపీడీవో శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి చంద్రశేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఏ ఎన్ ఎం ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్. జమాల్ బాషా

పాడేరు,ఫి బ్రవరి 29,మేజర్ న్యూస్,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. సీ. జమాల్ బాషా ప్రభుత్వ %శీ% ఆధ్వర్యంలో నడుస్తున్న ఏ ఎన్ ఎం ట్రైనింగ్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



ఇందులో భాగంగా అన్ని అటెండెన్స్ మరియు రికార్డుల పరిశీలించారు. విధులు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. తదుపరి పిల్లలకి ఆరోగ్యనికి సంబంధించి సమస్యలు అడిగి తెలుసుకుని పలు పరిశీలనలు జరిపారు.పిల్లలకు అందాల్సిన వైద్యం పై ఆర తీశారు, అలాగే పిల్లలకు సంబందించిన మేస్ వంటగది పరిశీలించారు, పిల్లలకు సరియైన పోషక ఆహారాలు అందుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు. విధి ధర్మాన్ని పాటించాలని జ్ఞానేశ్వరి ని సూచించారు

# ముగిసిన ప్రజా పోరు యాత్ర



జి.మాడుగుల,ఫిబ్రవరి29. మేజర్ న్యూస్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా పోరు యాత్ర మండలంలోని కే. కొడపల్లి పంచాయతీ పరాధేసి పుట్టు గ్రామం లో గురువారం ముగిసింది. తోమిదోవ రోజుల పాటు కొనసాగిన ప్రజా పోరు యాత్ర ముగింపు సందర్భంగా గ్రామస్తులు బీజేపీ నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు,ఈ కార్యక్రమం జి. మాడుగుల మండల అధ్యక్షలు కొరబోయిని నూకరాజు ఆధ్వర్యంలో జరిగింది, ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా మేధావుల కన్వీనర్ శ్రీమతి కురుస పార్వతమ్మ , జిల్లా ప్రధాన కార్యద్దర్శి సల్ల రామకృష్ణ లు పాల్గున్నారు... సమావేశములో ప్రధానమంత్రి శ నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రధన మంత్రి అవాస్ యోజ్జన్న, ప్రధన మంత్రి కిసాన్ సమన్ నిధి, ప్రధానమంత్రి సురక్ష భీమా, ప్రధమంత్రి జీవన్ భీమా, అటల్ పెన్షన్ యోజ్జన జలజీవన్ మిషన్ పథకాలు వివరిస్తు అలాగే గ్రామ సమస్యలు తెలుసుకున్నరు, గ్రామనికి సంభందించిన ప్రధానంగా గ్రామం లో నిరుపేద కుటుంబ లకు ఇల్లు రాష్ట్రా ప్రభుత్వం ముంజురు చేయాలి, మంచి నీటి సదుపాయం కల్పించాలి, సి సి రోడ్ నిర్మాణం జరగాలనీ తక్షణమే రాష్ట్రా ప్రభుత్వ అధికార్లు గ్రామనికి పర్యటించి గ్రామ సమస్యలు పరిస్కారం చేయాలనీ బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామనీ పార్వతమ్మ అన్నారు. ఈ కర్యకక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## మా భూములకు నష్టపరిహారం ఇప్పించండి



నక్కపల్లి(మేజర్ న్యూస్) సాగులో ఉన్న మాభూములకు నష్ట పరిహారం ఇప్పించాలని రీసర్వే డిటి ఈశ్వరరావుకు రాజయ్యపేట మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు.గురువారం మత్స్యకార నాయకుడు పిక్కి కోదండరావు ఆధ్వర్యంలో డిటి ని కలిసి వారు మా గ్రామంలో భూములు ఏపిఐఐసి వారు భూములు తీసుకొని ఉన్నారు.30సంవత్సరాలు గాసాగులో ఉన్నామని,మా భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.లేనిపక్షంలో సర్వే అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిక్కి కోటీ,మైలపిల్లి కాశి,కారే గుర్రన్న, కోదండరావు,పిక్కి మణి,కారే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బోయపాడు లో బాబు ష్యూరిటీ కార్యక్రమం



నక్కపల్లి: మండలంలోని రాజయ్యపేట శివారు గ్రామమైనా బొయపాడు లో బాబు షురిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు.మాజీ ఉప సర్పంచ్ సిరిపిల్లి అప్పలరాజు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అయినా సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తాయన్నరు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని తెలిపారు.

## విమానాశ్రమంలోఎస్ కాల్మ్ లాంచ్ ప్రారంభం

మేజర్ న్యూస్, ఫిబ్రవరి 29: హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో మరో అత్యాధునిక, అద్భుతమైన లాంచ్ని ఎస్ కాల్మ్ ప్రారంభించారని . ఈ విమానాశ్రమంలో డొమెస్టిక్ డిపార్చర్స్, లెవెల్ ఈ దగ్గర వుంటుందని సంస్థ సీఈవో వికాస్ శర్మ తెలిపారు. సందర్శకులు, ప్రయాణీకుల కోసం, అందరూ ఊహించిన దానికంటే సౌకర్యవంతంగా టాప్-టైర్ సౌకర్యాలతో రౌండ్ ది క్లాక్ సేవలను అందించేందుకు సిద్ధంగా వుందన్నారు. ప్రతీ ఒక్క ప్రయాణికుని విభిన్న అవసరాలను ఈ లాంజ్ను తీరుస్తుందన్నారు. ప్రయాణికులు వారి ప్రయాణంతో వారు రోజువారీ కార్యాలయ వ్యవహారాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవచ్చునని, ఇందుకోసం ఇక్కడ ప్రైవేట్ మీటింగ్ రూమ్స్ అందుబాటులో వుంటాయన్నారు.

సూర్య
పార్వతీపురం

## పదవీ విరమణ పొందిన రామలింగేశ్వర రావుకు
# ఎమ్మెల్యే శంబంగి చేతులు మీదుగా సన్మానం



బాడంగి. ఫిబ్రవరి 29. (మేజర్ న్యూస్):స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల రామలింగేశ్వర రావుకు గురువారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఒత్తిడిని తట్టుకొని 1986 వ సంవత్సరం నుండి నేటి వరకు 62 సంవత్సారాలు వయసు నిండిన తర్వాత వివాదా రహితంగా ఉంటూ పదవీ విరమణ పొందడం ప్రభుత్వ ఉద్యోగిగా మీ అమూల్యమైన సేవలను అందించడం ఆనందదాయకమని నీ భాగస్వామి నుండి కుటుంబ సభ్యుల వరకు అందరూ మీకు సహాయసహకారాలు ఎంతో అందించి ఉంటారని ఆయన అన్నారు మీ శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎంపీపీ భోగి గౌరీ ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూధనరావు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు బి రమేష్ నాయుడు జడ్పిటిసి రామారావు ఎంపీడీవో ఆంజనేయులు మండలంలోని ప్రజా ప్రతినిధులు పలువురు అధికారులు వారి మిత్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# సిక్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉంచాలి

## జిల్లా మలేరియా అధికారి జగన్ మోహన్ రావు



పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్): వసతి గృహ విద్యార్థులకు సంబంధించి తప్పనిసరిగా సిక్ రిజిస్టర్న్లు ఉంచాలని, అలాగే అనారోగ్యంతో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు ఏ విధంగా వైద్య పరీక్షలు అందుతున్నాయో అన్నదానిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్ మోహన్ రావు అన్నారు. మండలంలోని రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గురువారం అయినా సందర్శించారు. పలువురు విద్యార్థులు అనారోగ్యంతో ఉండడంతో వారి వివరాలను అడిగి తెలుసుకుని సిక్ రిజిస్టర్న్లు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని పరిస్థితిని చూసి విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని వస్తువు అధికారులకు ఆదేశించారు. పరీక్షల వేళ విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరగకుండా వారిలో మనోధైర్యం నింపుతూ ఆరోగ్యం పై శ్రద్ధ ఉంచాలని అన్నారు. అవసరమైతే విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని, తప్పనిసరిగా ఏఎన్ఎం క్రమం తప్పకుండా వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై ఆరాతీయాలన్నారు. ఆయనతో పాటు సూపర్వైజర్ , అధికారులు హెచ్ఎం, వార్డెన్ ఉన్నారు

# జగనన్న మహిళా మార్ట్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి రాజన్న



సాలూరు ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ జగనన్న మహిళ మార్ట్ ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర గురువారం ఉదయం మీ సేవ భవనములో స్టాల్స్ ప్రారంభించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డ్వాక్రా సంఘ సభ్యులకు స్వయం ఉపాధి కోసం 18 లక్షల రూపాయలు మంజూరు చేసి నిత్యవసర వస్తువులు బహుళ జాతి కంపెనీలతో మెప్మా డైరెక్టర్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని అన్నారు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేశారని అన్నారు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందుబాటులో ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు నిత్యవసర వస్తువులు నాణ్యత క్వాలిటీ చూసుకొని వస్తువులు కొనుక్కోవాలని అన్నారు రాజకీయ నాయకులు పత్రిక విలేకరులు ప్రజలు డ్వాక్రా మహిళలు హార్దిక అభివృద్ధికి సహకరించాలని కోరారు జగన్మోహన్ రెడ్డి మహిళలకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు వైయస్సార్ చేయూత నిధులు త్వరలో మహిళలు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ ఈశ్వరమ్మ వైఎస్ఆర్సిపి వార్డు కౌన్సిలర్ రాపాక మాధవరావు గిరి రఘు వి రమణ అప్పలనాయుడు దీపిక మున్సిపల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆశ్రమ విద్యార్థుల మరణాల నివారణ చర్యలు చేపట్టాలి

## గిరిజన సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్

పార్వతీపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్.. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల మరణాలు పట్ల అధికారుల అప్రమత్తమై నివారణ చర్యలకు ఉపక్రమించాలని గిరిజన సంక్షేమ సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. పార్వతిపురం ఐటిడిఏ పరిధిలో వారం రోజుల్లో నలుగురు గిరిజన విద్యార్థులు కేవలం అధికారుల వసతి గృహ నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఏది ఏమైనా గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమెకు క్షేత్రస్థాయిలో పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో అవసరాలు సమస్యల పట్ల ఎస్ఎఫ్ఐ గిరిజన సంక్షేమ సంఘం ఇతర సంఘాల తరఫున పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నాయకులు సభ్యులు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి కలెక్టరేట్ వద్ద నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మరణాలను ప్రభుత్వం సీరియస్గా తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని వసతి గృహాల్లో గతం మాదిరి ఆరోగ్య సిబ్బందిని నియమించి పరిస్థితి చేయి దారకముందే విద్యార్థులకు ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు వసతి గృహాల్లో రక్షిత మంచిదనీరు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు డైట్ చార్జీలు పెంచి మెరుగైన ఆహారం విద్యార్థులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియామకం చేపట్టి వసతి గృహాల నిర్వహణ పక్కాగా జరిగేలా ముందుకు పోవాలని అన్నారు అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరణించిన విద్యార్థుల విద్యార్థులకు నష్టపరిహారం ఇచ్చే విషయాన్ని అలాగే వైద్య సిబ్బంది నియామకం వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే దిశగా ముందుకు పోతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు పి సంఘం విద్యార్థి సంఘం నాయకులు సిహెచ్ సీతారాం ఏ చంద్రశేఖర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు.

## ఎంఈఓ సామల సింహాచలం



పార్వతీపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్.. ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి, ఉమ్మడి జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు చేజిక్కించుకున్న విద్యార్థిని విద్యార్థులకు పార్వతీపురం మండల ఎంఈఓ సామల సింహాచలం ప్రశంసా పత్రాలను అందజేశారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులను అభినందిస్తూ అలాగే వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ఆఫీసుగా అడుగులు వేసిన ఉపాధ్యాయుడు గోవిందనాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. 10 విద్యార్థులతో ముచ్చటిస్తూ పరీక్షలు ఆసన్నమైనందున మరింత కటోర దీక్షతో చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా చదువుతూ పరీక్షల్లో ప్రతిభా పాటవాలు కనపరిచి మంచి ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు. వెనుకబడ్డ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ ఘనపరిచి మెరుగైన ఫలితాలు వచ్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తిరుమలాచార్యులు కోటేశ్వరరావు విజయలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవలే గుర్తింపునిస్తాయి

పార్వతీపురం, ఫిబ్రవరి 29 : ఉద్యోగి విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ అన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఇ.సూర్య రావుకు గురువారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసులో చేరిన ప్రతీఒక్క ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణ సాధారణమన్నారు. పనితనంతో ప్రదర్శించిన సేవలే చిర స్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రమ శిక్షణతో విధుల్లో ఆయన చూపిన నిబద్ధత, అంకిత భావం అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధికారుల పట్ల వినయ విధేయతలతో మెలిగేవారని కొనియాడారు. సహోద్యోగుల బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా ఆయన చూపిన చొరవ స్ఫూర్తిదాయకమని అన్నారు. శేష జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఓ పి గణేష్ బాబు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజినీర్ ఎమ్.గజపతి రావు, సహాయ ఇంజినీర్ సిహెచ్.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ సుజాత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పార్వతీపురం ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్.. ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 32 కేంద్రాలలో రెగ్యులర్, కంపార్ట్మెంట్ విద్యార్థులు కలిసి 13200 పరీక్షకు హాజరవుతున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 5756 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5700 అలాగే కంపార్ట్మెంటల్ విద్యార్థులు 1744 పరీక్షలను రాయనున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఆయా సెంటర్లలో చీఫ్ సూపర్డెంట్లు డివోలు నియామకం పూర్తికాగా రెండు సిట్టింగ్ స్క్వార్లు రెండు ఫ్లయింగ్ స్క్వార్లను నిర్వహణ లోటుపాట్లు లేకుండా పక్కాగా జరిగేలా ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు విధిగా పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సేవలతో పాటు నిరంతర విద్యుత్తు మంచినీటి సౌలభ్యం అందుబాటులో ఉంటాయని అలాగే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విధంగా అన్ని రూట్లలో ఆర్టీసీ సేవలు అందు బాటులో ఉంటాయని అందుకు తగిన ఆదేశాలు రవాణా శాఖకు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

17 సూర్య
విజయనగరం

# ఉపాధ్యాయ, ఉద్యోగ , పింఛను దారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## తాలూకా కేంద్రం బొబ్బిలిలో ఎపిటిఎఫ్ ధర్నా



బొబ్బిలి ఫిబ్రవరి 29(మేజర్ న్యూస్):ఉపాధ్యాయ, ఉద్యోగుల పింఛను దారుల న్యాయమైన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పాత తాలూకా కేంద్రం బొబ్బిలి లో గురువారం ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జె సి రాజు, జిల్లా నాయకులు బంకురు జోగినాయుడు బొబ్బిలి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆద్వర్యం లో ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాలో పింఛను దారులు ఉద్యోగులు పాల్గొని మద్దతు ప్రకటించి ధర్నాను విజయవంతం చేశారు. పించనుదారుల సంఘ రాష్ట్ర నాయకులు రౌతు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల నమ్మకాన్ని కోల్పోయిందని ఏవిషయంలోను ప్రభుత్వం ఉద్యోగుల యెడల విశ్వసనీయత ను కనుపరచలేదని అన్నారు పించనుదారులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు జోగి నాయుడు మాట్లాడుతూ మధ్యంతర భృతి తక్షణమే 30శాతం గా ప్రకటించాలన్నారు. ప్రభుత్వ మోసపూరిత చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర నాయకులివెజ్ సి రాజు మాట్లాడుతు గడచిన 5 సంవత్సరాల కాలంలో ప్రతివిషయం లోను ఉద్యోగ ,ఉపాధ్యాయ పింఛను దారులను ప్రభుత్వం మోసాగిస్తూనే ఉందని ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు.చెల్లించాల్సిన బాకాయిలు చెల్లించకుండ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గిరిచేసిందన్నారు. తక్షణమే 20 వేల కోట్ల బాకాయిలు చెల్లించాలన్నారు. జిల్లా కార్యదర్శి పీటర్ మాట్లాడుతు దుర్మార్గమైన సి పి ఎస్, జి పి ఎస్ లను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ ,ఉద్యోగుల యెడల చూపిస్తున్న ఈ వివక్షతకు సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. అనంతరం మెమోరాండంను బొబ్బిలి తహసీల్దార్ త్రినాథ నాయుడు కు నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, సుధాకర్, రామకృష్ణ, శ్రీనివాసరావు, లక్ష్మణ రావు, చిన్నా రావు, స్టేట్ కౌన్సెల్లర్ పద్మ, నాగేశ్వర రావు, పింఛను దారులు , ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో పోస్టర్ ఆవిష్కరణ



కొత్తవలస :మండలంలోని పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయించండి –సమాజం నుండి పోలియో ని తరిమికొట్టండి : వైద్యాధికారి డా " గోపాలకృష్ణ.అన్నారు మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం లో అప్పుడే పుట్టినపిల్లలు నుండి 5సంవత్సరాల వయస్సు పిల్లలు కి అందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. పీహెచ్ సి పరిధిలో 19 బూత్ లలో 1710 మంది పిల్లలు కి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు.4,5,తేదీలలో హౌస్ టూ హౌస్ తిరిగి మిస్ అయిన పిల్లలు కి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. గ్రామాలలో మైగ్రేటెడ్ చిల్డ్రన్స్, కోళ్ల ఫా రాలు, ఇటుకు బట్టీ లు దగ్గర నివాసం ఉన్న వారిని కవర్ చేయాలనీ తెలిపారు.సిబ్బంది, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. ఎమ్స్, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ అందరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరావు , ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాలు పంపిణీ



ఎస్ కోట, ఫిబ్రవరి 29 మేజర్న్యూస్:స్థానిక సాయిబాబా వారి దేవస్థానం యందు వాసవి క్లబ్ వనిత ఎస్ కోట వారు పేదలకు నిత్యవసరాలు పంపిణీ చేయడం జరిగింది. వాసవి క్లబ్ వ్యవస్థలో సేవ అనేది ప్రధాన అంశమని సమాజంలోని వివిధ వర్గాల వారికి సేవ చేయడమే మా అంతిమ లక్ష్యం అని వనిత క్లబ్ ఎస్.కోట అధ్యక్షురాలు వాసవియన్ కందుకూరి కళ్యాణి అన్నారు ఈ కార్యక్రమం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు నాలుగు సంవత్సరాల కు వచ్చే ఒక లీప్ ఇయర్ రోజున సేవ చేయడమే మన కర్తవ్యం అని ఇంటర్నేషనల్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వాసవియన్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ ఆదిమూలం రత్నావతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్ రీజనల్ సెక్రటరీ హరీష్ కుమార్ వాసవి జిల్లా కోఆర్డినేటర్ కొల్లా పుష్పారాణి వాసవి 214 జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ వాసవి వంకదార సుశీల వాసవి క్లబ్ మెగా సభ్యులు వాసవియన్ కందుకూరి ఈశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

బాడంగి. ఫిబ్రవరి 29. (మేజర్ న్యూస్): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాల మరియు కళాశాలలో రెండు కేంద్రాల్లోనా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు మార్చి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరముల పబ్లిక్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వాటికి కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని సి ఎస్ లు వి శంకర్రావు టి రామదాసు లు తెలిపారు గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉద యం 9 గంటలకు పరీక్షలు మొదలవుతాయని విద్యార్థులంతా అరగంట ముందు తప్పనిసరిగా రావాలని పెన్ను, అట్ట, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకొని రావాలని స్మార్ట్ ఫోన్ స్మార్ట్ వాచ్ తదితర వస్తువులకు పరీక్షా కేంద్రం లోపలికి ఎటువంటి అనుమతి లేదని పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగిందని 144 సెక్షన్ అమల్లో ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు డి ఓ సిహెచ్ అశోక్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా జమ్మదేవిపేట నందీశ్వర తీర్థం అలరించిన గుర్రపుపంధాలు



లక్కవరపుకోట ఫిబ్రవరి )మండలం లోని జమ్మదేవిపేట గ్రామములో గల శ్రీ నందీశ్వర ఆలయ తీర్థము తొలిరోజు గురువారం వైభవంగా జరిగింది ఈ సందర్భముగా గ్రామస్తులు నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రము జిల్లాస్థాయి గుర్రపు పంపదాలను నిర్వహించగా ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు ఈ సందర్భంగా పోటీలలోగెలుపొందినగుర్రాల యజమానులకు బహుమతులు అంజేశారు ఈ పోటీలలో ఎల్ కోట వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ సింగపూర్ సత్యన్నారాయణకు చెందిన 3 గుర్రాలు మెదటి రెండవ కాలీ గుర్రము విక్రమ్ గుర్రాలు గెలుపొందాయి అలాగే 5 వ బహుమతి కూడా సాయి విరాట్ గుర్రం గెలుపొందింది మూడవ బహుమతి భోగాపురం జర్సీ నాలగవ బహుమతి దేవరపల్లి కి చెందిన రాఖీ 6 వ మహుమతి వైజాగ్ లక్కి గుర్రాలు గెలుచుకున్నాయి వీరికి గ్రామ సర్పంచ్ కిరణ్ బెహరా వరహాల బాబు ఆవాల సత్యన్నారాయణ కొట్యాడ ఈశ్వర రావు తధీతరులు పాల్గొని బహుమతుల ప్రదానం చేసారు

# 98,991 మందికి పల్స్ పోలియో



పాలకొండ, మేజర్ న్యూస్ పల్స్ పోలియో కార్యక్రమంలో 98,991 మందికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బగాది జగన్నాథ రావు తెలిపారు. పాలకొండ మండలం అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం ఆకస్మికంగా సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. పోలియో వేక్సిన్, కోల్డ్ చైన్ సిస్టమ్ ను, వేక్సిన్ కేరియర్ లను తనిఖీ చేసారు. జిల్లాలో మొత్తం42 మొబైల్ టీమ్ లు, 19 ట్రాన్సిట్ టీమ్ లు, 905 బూత్ లు ఏర్పాటు చేశామన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల 98,991 పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతీ ఆరోగ్య కేంద్రానికి సరిపడవేక్సిన్ , ప్రచార సామగ్రి, ఇతర సామగ్రి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మార్చి 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల తల్లి తండ్రులు సమీపంలో ఉన్న పల్స్ పోలియో కేంద్రంకు వెళ్ళి వేక్సిన్ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. హైరిస్క్ ఏరియాపై పత్యేక పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

# విద్యార్థుల ట్యాబుల విషయాల అలసత్వం వద్దు

## మండల విద్యాధికారి పాపినాయుడు వెల్లడి



భోజనాల నాణ్యతను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి పాపినాయుడు

పూసపాటిరేగ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ విద్య కోసం విద్యార్థులకు అందించిన ట్యాబుల విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మండల విద్యాధికారి పాపినాయుడు అన్నారు. మండలంలోని తిప్పలవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రాజ్ కుమార్ తో కలిసి పాపి నాయుడు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. తరగతి గదుల్లోని 8, 9 తరగతులను పరిశీలించి విద్యార్థులు ట్యాబులు వినియోగంపై ఆరా తీశారు. సాంకేతిక విద్య పరిజ్ఞానంలో భాగంగా ట్యాబులు వినియోగాన్ని మెరుగుపరుచుకునే విధంగా విద్యార్థుల చొరవ చూపాలన్నారు. సాంకేతిక విద్య ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకే ట్యాబులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పాఠశాలలో భోజనాల నాణ్యతను పరిశీలించారు. రుచికరమైన ఆహారాలు మెనూ ప్రకారం వండకపోయినా చర్యలు తప్పదని అని వనక నిర్వాహకులను హెచ్చరించారు. మండల విద్యాధికారులు భోజనాల పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ : రూ.60 లక్షల స్పోర్ట్స్ సెస్ నిధులతో ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం శంకుస్థాపన చేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రి ఎదురుగా స్కేటింగ్ రింగ్ ఆవరణలో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నారు. నర్సీపట్నం బాక్సింగ్ క్రీడాకారులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి అడుగులు పడడంతో క్రీడాకారులు, బాక్సింగ్ కోచ్ లు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 200 మంది బాక్సర్లు ఉన్న నర్సీపట్నం ప్రాంతంలో బాక్సింగ్ హాల్ నిర్మాణంతో మరింతమంది శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయస్థాయిలలో పతకాలు సాధించే వీలు కలిగిందని కోచ్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ సెస్ గ్రాంట్ నుండి రూ.60 లక్షలు మంజూరు చేశారన్నారు. దీనిలో రూ.46 లక్షలతో స్పోర్ట్స్ రూమ్, ఆఫీస్ రూమ్, టాయిలెట్ బ్లాక్ నిర్మిస్తున్నామన్నారు. మిగిలిన రూ.14 లక్షలతో బాక్సింగ్ సంబంధిత క్రీడా సామాగ్రిని కొనుగోలుకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. స్థానిక క్రీడాకారులు ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అనేక పతకాలు సాధించారని , మరింత నైపుణ్యంతో సాధన చేసి నర్సీపట్నం ప్రాంతానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకా శివ, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, వార్డ్ ఇంచార్జ్ తెన్నేటి జాన్సన్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు, నాయకులు, నింజాస్ అకాడమీ వెలగా నారాయణరావు, అకాడమీ డైరెక్టర్లు, శాప్ కోచ్ అబ్బు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు, నింజా అకాడమీ క్రీడాకారులుపాల్గొన్నారు.

## వృద్ధ, దీర్ఘకాలిక అనారోగ్యం కలిగిన ఉపాధ్యాయులను మినహాయించాలి



అనకాపల్లి, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, మూల్యాంకనం విధుల నుంచి యాభై ఐదు సవంత్సరాలు పైబడిన, దీర్ఘాకాలిక అనారోగ్య సమస్యలుతో భాదపడుతున్న ఉపాధ్యాయులను, బాలింతలకు మినహాయింపు ఇవ్వాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట లక్ష్మిని ఎస్టీయూ అనకాపల్లి జిల్లా శాఖ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు గురువారం ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఈ విషయం పై అనకాపల్లి జిల్లా విద్యా శాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఆచంట రవి, కోడూరు పరదేశి, స్టేట్ కౌన్సిలర్ ఐవీ రామిరెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి గంగాధర్, జిల్లా కౌన్సిలర్ ఉమా మహేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు అర్ త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేకమైన అవసరంగా అర్ యూబీలు

## రూ.11 కోట్లుతో లంకెలపాలెం, సత్యనారాయణపురం రైల్వే అండర్ పాస్ లు మంజూరు.- ఎంపి బీ వీ సత్యవతి



అనకాపల్లి, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: అనకాపల్లి వాసిగా మూలపేట – సత్యనారాయణపురం అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి గతంలో ఒక అడుగు కూడా ముందుకు పడలేని పరిస్థితులు మనం చూసాము. అనకాపల్లి ఎంపీగా మీ అందరి ఆశీస్సులతో గెలిచిన తర్వాత నా డ్రీమ్ ప్రాజెక్ట్ గా రైల్వే మినిస్టర్ తోని, బోర్డ్ చైర్మన్ తోని, జోనల్ లెవెల్ మీటింగ్స్ కండక్ట్ చేసి ఒక ప్రత్యేకమైన అవసరంగా దృష్టి పెట్టి సత్యనారాయణపురం – మూలపేట రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని మనం సాధించుకోగలిగాం అని డాక్టర్ ఎంపీ సత్యవతి తెలియజేశారు. గురువారం ఎంపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మూలపేట సత్యనారాయణపురంలో ముఖ్యంగా రైల్వే అండర్ పాస్ కు అవతల చాలా కుటుంబాలను నివసిస్తున్నాయి ఏదైనా హెల్త్ ఎమర్జెన్సీస్ గాని, హాస్పిటల్ ఎమర్జెన్సీస్ గాని, హార్ట్ ఎటాక్ పక్షవాతం లాంటి ఏవైనా సరే ఎమర్జెన్సీ వచ్చినప్పుడు అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి అక్కడ ఉండడం చాలా దురదృష్టకరం. గతంలో చాలా ప్రభుత్వాలు మారాయి గాని దీని మీద దృష్టి పెట్టకపోవడం చాలా దురదృష్టం అని తెలియజేశారు. అదేవిధంగా రైల్వే అండర్ పాస్ హైట్ పెంచడానికి కూడా రైల్వే పర్మిషన్స్ లేకపోవడం వలన అక్కడ పర్మిషన్ ఇవ్వడం కుదరదు అని రైల్వే డిపార్ట్మెంట్ కరాకండిగా చెప్పినప్పటికీ కూడా అధికారుల్ని స్థానిక ప్రదేశానికి తీసుకెళ్లి సమస్యను వివరించి దాని పరిష్కారం దిశగా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా లంకెలపాలెం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ కూడా కిందన రోడ్డు క్లోజ్ చేయడం అదేవిధంగా రైల్వే గేట్ క్లోజ్ చేయడము ప్రజలు అనకాపల్లి గాని విశాఖపట్నం వెళ్లడానికి గాని నేషనల్ హైవే కి రావడానికి గాని చుట్టూ తిరిగి రైల్వే అండర్ బ్రిడ్జ్ ద్వారా రావడం జరుగుతుందని, కొన్ని సందర్భాల్లో అక్కడ యువకులు, వ్యాపారులు దగ్గరగా ఉంటుందని చెప్పి ఆ యొక్క రైల్వే ట్రాక్ ధాటాడం వల్ల అనేకమైన ప్రమాదాలు దారితీస్తాయి అని గ్రహించి అక్కడ కూడా మనం అర్యూబీ పరిష్కారం దిశగా ప్రయత్నం చేసాము అని అన్నారు. ఏదేమైనప్పటికీ గతంలో స్టేట్ ఫండ్స్ ఖచ్చితంగా పెడితే రైల్వే ద్వారా పని త్వరతగతిన పూర్తవుతుంది అని చెప్పినప్పటికీ కూడా ప్రస్తుతం పూర్తిగా రైల్వే డిపార్ట్మెంట్ స్టేట్ తో సంబంధం లేకుండా 11 కోట్లు పెట్టి లంకెలపాలెం, సత్యనారాయణపురం రైల్వే అండర్ పాస్ ఆర్యుబీలు కంప్లీట్ చేయడం అనేది వైయస్సార్సీపి సక్సెస్ గా తెలియజేశారు. ఇప్పటివరకు పక్కనుండి హేళనా గా మాట్లాడిన ప్రతిపక్షాలు మాటలని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# దళిత మహిళకు డ్వాక్రాలో అన్యాయం

## సంఘం నుంచి బహిష్కరణ
## బట్లపూడి శ్రీరామ్ గ్రూప్ సభ్యుల నిర్వాకం
## స్పందనలో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం



అనకాపల్లి, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలో ఒక దళిత మహిళకు అన్యాయమే జరిగింది. సాక్షాత్తు డిఅర్డీఏ( వెలుగు) శాఖ సమక్షంలో నిర్వహించబడే డ్వాక్రా సంఘం నుంచి ఆమెను భహిష్కరించారు. మండలంలోని భట్లపూడి గ్రామంలో శ్రీరామ్ డ్వాక్రా సంఘం గత పదేళ్లుగా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిర్వహించబడుతుంది. అదే పదేళ్లుగా పది మంది సభ్యులు కొనసాగుతూ ఉన్నారు. ఇటీవల గ్రూప్ సభ్యుల్లో ఒక ఆమె విశాఖ వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో మరో మహిళను చేర్చి గ్రూప్ నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన దళిత మహిళ తెరిపల్లి రత్నం శ్రీరామ్ గ్రూప్ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. తన ఆర్థిక పరిస్థితి సరిగా లేక కొంతకాలం ప్రతినెలా చెల్లించాల్సిన రుసుము చెల్లించలేకపోయానని, అప్పు చేసి మరీ గత ఏడాది నవంబర్ లో డ్వాక్రా రుణం వడ్డీతో సహా పూర్తిగా చెల్లింపు చేశానని, నా తరువాత మా సంఘం ప్రెసిడెంట్, సెక్రెటరీలు డిసెంబర్ నెలలో అదే అప్పుకు వారి వంతు రుసుము చెల్లించారని అన్నారు. ఇప్పుడు మా గ్రూప్ నుంచి నన్ను వెలివేసి నాకు తెలియకుండా రుణం కోసం బ్యాంకు కు దరఖాస్తు చేసారని, నేను గ్రూపులో మనేస్తాని అంటూ ఒక లెటర్ ను నా సంతకం ఫోర్జరీ చేసి తయారు చేసారని అన్నారు. ఒక దళిత మహిళ అని కూడా చూడకుండా గ్రూప్ నుంచి వెలివేశారని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు చేశానని అయినా న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళితరాలినైన నాకు న్యాయం చేయాలని ఆమె కోరారు

# నేడు వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీకి సర్వం సిద్ధం



–దేవరాపల్లి, ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ : వైయస్ఆర్ పెన్షన్ కానుక కింద 65.92 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకిప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు. ఈ నెల 1 నుంచి సి ఆర్ డి ఏ పరిధిలో ఉన్న భూమి లేని నిరుపేదపెన్షనర్లకు రూ.2500/- నుంచి రూ. 5000/- పెంచడం జరిగిందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఒకప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెల పెన్షన్ మొత్తాలను మార్చి 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటివద్దే, వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం (మార్చి 1వ తేదీ) తెల్లవారు జామునుంచి వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసంప్రభుత్వం రూ.1958.52 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈమొత్తాలను గ్రామ, వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని, సచివాలయాల ద్వారా వాలంటీర్లుపెన్షనర్లకు వారి ఇంటి వద్ద, నేరుగా పెన్షనర్ల చేతికే పెన్షన్ మొత్తాలను అందచేస్తారని అన్నారు. ఇందుకోసం 2.66 లక్షల మంది వాలంటీర్లు సిద్ధంగా వున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్అందచేసే సందర్భంలో గుర్తింపు కోసం ఆధార్ నిర్ధారిత బయోమెట్రిక్, ఐరిస్, ముఖ ప్రమాణీకరణ విధానాలను అమలు చేస్తున్నామని, అలాగే ఆర్బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతపంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లను ఆదేశించామని అన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీలు భాగస్వాములఅవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల డిఆర్డిఎ కార్యాలయాల్లోని కాల్ సెంటర్ల ద్వాంపెన్షన్ల పంపిణీని పర్యవేక్షిస్తామని తెలిపారు

# నక్కపల్లిలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



నక్కపల్లి(మేజర్ న్యూస్)తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత సమక్షంలో నక్కపల్లికు చెందిన 50 కుటుంబాలు టిడిపి కండువా కప్పికున్నారు.గురువారం క్రిష్ లే అవుట్ అనిత స్వగృహంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పి శెట్టి వెంకటేష్, నక్కపల్లి టౌన్ అధ్యక్షులు అద్దూరి లోవరాజు ఆద్వర్యంలో నక్కపల్లి ఎస్సికాలనీ,రెల్లి కాలని కు చెందిన నాని బాబు,జీవన్ కుమార్,యేసు ,కృష్ణ,సుజీయ్,వేణు,రాజేష్పలువురు యువకులకు అనిత కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కష్టపడి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త కు తేదేపా లో మంచి గుర్తింపు,గౌరవం ఉంటాయని తెలిపారు.మీరంతా ఈ 55 రోజులు పార్టీ గెలుపు కొరకు పనిచేయాలని అన్నారు.వారంతా పార్టీ గెలుపు కొరకు పనిచేస్తారన్నారు.ఈ కొప్పిశెట్టి బుజ్జి.అల్లాడ తాతారావు దేవరపు దొర (నూకరాజు )దేవరపు లోవరాజు అల్లాడ రాము అల్లాడ సన్యాసిరావు, కొప్పిశెట్టి వీర నాగేశ్వరరావు ,మీసాలు ఉమామహేశ్వరరావు దేవరపు అచ్చయ్య అద్దూరి రవిరామ్ శంకర్ కొల్లాటి అప్పారావు మునుకోట అప్పన్న,

# బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలి

## రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొందు సీతారాం




నర్సీపట్నం, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో 2025 నాటికల్లా బాల్య వివాహాలను సంపూర్ణంగా నిలువరించే లక్ష్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వేతర సంస్థల సమన్వయంతో పనిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం అన్నారు. గురువారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్.వి.జయరామ్ అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా స్త్రీ,శిశుసంక్షేమ శాఖ, రెవెన్యూ, విద్యాశాఖ జిల్లా బాల్య వివాహాల నిర్మూలన అధికారులకు బాల్య వివాహాలు నిర్మూలనలో ప్రభుత్వ శాఖల పాత్రపై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందు సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ, 2022 మే నెల నుండి బాలల హక్కుల పరిరక్షణకు, బాల్య వివాహాల నిర్మూలనకు రాష్ట్రవ్యాప్తంగా 1649 గ్రామాలు, 743 గ్రామ పంచాయితీలలో పర్యటించి గ్రామస్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.మన రాష్ట్రంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మినహా మిగతా జిల్లాలలో హెచ్చు,తగ్గుల మధ్య బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నట్టు సర్వే వెల్లడించిందన్నారు.ప్రతీ బాల్య వివాహంపై ఆయా పోలీసు స్టేషన్లలో స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడులు పట్టించుకోకుండా, పూర్తి స్థాయిలో ఎఫ్ఐఆర్ లు నమోదు జరిగేలా ఉత్తర్వులు జారీచేయాలని కమిషన్ రాష్ట్ర పోలీసు డిజిపికి సూచనలు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఇటువంటి బాల్య వివాహాలు జరిపించిన వారిపైనా, సమాచారం తెలిసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చూస్తూ ఊరుకోదని, కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడదన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలు అమలు ఏకైక లక్ష్యంగా ప్రణాళికలతో అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి సదస్సులు, సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడానికి ఎవరు భయపడవద్దని, మేము మీకు అండగా ఉంటామని ఆయన క్రింది స్థాయి సిబ్బందికి భరోసా ఇచ్చారు.ఆర్డీవో జయరామ్ మాట్లాడుతూ, బాల్యవివాహాలు అరికట్టడానికి ముఖ్యంగా అక్షరాస్యత ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. విద్యా జ్ఞానం వలన సొంతంగా ఆలోచించగలిగే శక్తి వస్తుందన్నారు. ప్రధానంగా బాల్యవివాహాలు నిలుపుదలలో అన్ని ప్రభుత్వ శాఖల కృషి, సమన్వయంతోనే నివారించగలమని ఆయన అన్నారు. అనకాపల్లి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ ఆఫీసర్ కె.అనంత లక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, ఆదేశాలతో గ్రామ స్థాయి నుండి వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అతి త్వరలో నూరుశాతం బాల్య వివాహాల రహిత జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వి.సన్యాసిరాజు, నర్సీపట్నం సి. డి.పి.ఓ మేరీ సువార్త, పోలీసు అధికారి బి.జోగారావు, మండల విద్యాశాఖాధికారి తలుపులు, సిడిపి ఓ లు, తహాశీల్దార్లు, మండల విద్యాశాఖాధికా రులు,మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ కార్యదర్శులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రావాలి



పూసపాటి రేగ : వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందని కొబ్బరి ఉత్పత్తిదారుల సహకార సంఘం పూర్వ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం సెంచూరియా యూనివర్సిటీలో వ్యవసాయ సాంకేతిక రంగంపై గురువారం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించే శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో 70 శాతం మంది వ్యవసాయమై ఆధారంగా జీవనోపాధి పొందుతున్నారని వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు నడిపించేందుకు వనరులను సమకూర్చుకుంటూనే నాణ్యమైన ఆరోగ్యకరమైన వంగడాలతో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా తీర్పురాంత గ్రామాల్లో కొబ్బరి ఉత్పత్తులు ద్వారా సాధిస్తున్న దిగుబడులను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఆత్మ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు సాల్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులతో పాటు కొబ్బరి ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు ఎరకయ్య దొర కూడా పాల్గొన్నారు.

# ఈ.వీ.యం. స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్ఎస్పీ కార్యాలయం పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ (గొడౌన్)ను గురువారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలో భాగంగా ఆయన ఆ ప్రాంతాన్ని, సీల్ ను, సి.సి.టీవీల ఫుటేజ్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ, అడిషనల్ ఎస్.పి. బి.విజయభాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. ఎ.రవిబాబు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియేట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి



అనకాపల్లి, ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్: శుక్రవారం నుండి జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలు సజావుగా జరిపించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధిలతో గురువారం నిర్వహించిన వెబ్ఎక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ పరీక్షా కేంద్రంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు వుండాలన్నారు. నిరంతర విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు బందోబస్త్ తో పరీక్షా కేంద్రాలకు తీసుకు వెళ్ళి 9-00 గం. తెరవాలని ఆదేశించారు. ప్రతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సిసి కేమేరాలను పరిశీలించాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి వెళ్లేందుకు వీలుగా ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులను నడపాలని ఆర్.టి.సి. డి.యం.ను ఆదేశించారు. కేంద్రానికి 500 మీ.ల దూరం వరకు జెరాక్స్ సెంటర్లను మూయించాలన్నారు. పరీక్షా కేంద్రాల లోనికి వెళ్లేందుకు ప్రత్యేక అధికారులకు తప్ప విలేకర్లతో సహా ఎవరికీ అనుమతి లేదన్నారు. పరీక్షలైన వెంటనే పోస్టు ద్వారా ఆన్సర్ పత్రాలను పంపించాలన్నారు. పోలీస్, విద్యుత్, అగ్నిమాపక శాఖలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ వెబ్ఎక్స్ సమావేశంలో ప్రాంతీయ ఇంటర్మీడియేట్ అధికారి సుజాత, డి.ఆర్.ఓ. దయానిధి, డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ హేమంత్, డిపివో శిరీషారాణి, జిల్లాలో గల38 కేంద్రాల ప్రిన్స్ పాల్ లు పోస్టల్, ఆర్టీసీ, పోలీసు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## పెండింగ్ సమస్యల సాధన కోసం

# నర్సీపట్నంలో ఏపీటీఎఫ్ ధర్నా



నర్సీపట్నం, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నర్సీపట్నంలో గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ నర్సీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సీనియర్ ఏపీటీఎఫ్ నాయకులు కే సత్యారావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన 70 మంది ఏపీటీఎఫ్ కు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, నర్సీపట్నం జోన్ ఇంచార్జ్ పడాల అప్పారావు మాట్లాడుతూ,12వ వేతన సవరణలో ఐ ఆర్ 30శాతం తక్షణమే ప్రభుత్వం ప్రకటన చేయాలని, పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు పరచాలని, పెన్షనర్స్ అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను సవరించాలని, అప్రెంటిస్ విధానాన్ని రద్దుచేసి రెగ్యులర్ స్కేల్ తో కొత్త డీఎస్సీ నియామకాలు చేపట్టాలని, లోన్లు, క్లైయిమ్ లు, సరెండర్ లీవ్ , మెడికల్ రియంబర్స్మెంట్ బిల్స్ చెల్లించాలని, 117 జీవోను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించామన్నారు. అనంతరం స్థానిక మండల కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డి నూకరాజు, రాష్ట్ర కౌన్సిలర్లు కే సత్యనారాయణ, ఆర్ వి దొర, జిల్లా కార్యదర్శి ఎం జయలక్ష్మి, సీనియర్ నాయకులు ఊడి అప్పారావు, కే సత్యారావు, ఆరు మండలాల సంఘ సభ్యులు పాల్గొన్నారు

# రావివలసలోరెండోరోజు సూపర్ సిక్స్ పైఇంటింటిప్రచారం

గరుగుబిల్లి, ఫిబ్రవరి29, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా గురువార%శీ% క్లస్టర్ ఇన్చార్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరిం చారు. ఈసందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజేయ డం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేల రూపాయలు చెల్లించడం జరుగు తుంద న్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ

# అభివృద్ధే నా ధ్యేయం



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వార్డులో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో లి45లక్షల 4వేలు రూపాయల వ్యయంతోలి నిర్మించిన మూడు సామాజిక భవనములు ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి,రిబ్బను కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు.నక్కవానిపాలెంలో లి15లక్షల 80వేలు రూపాయుల వ్యయంతోలి నూతనంగా నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవం.క్రాంతినగర్లో లి9లక్షల 80వేలు రూపాయుల వ్యయంతోలి నూతనంగా నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవం.పాత రేసపువానిపాలెం నందు లి19లక్షల 80వేలు రూపాయుల వ్యయంతోలి నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళీక్రిష్ణ రెడ్డి,24వార్డు నాయకులు,గ్రామ పెద్దలు,సచివాలయం కన్వీనర్లు,కార్యకర్తలు,మహిళలు,సచివాలయం సిబ్బంది,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



విజయనగరం/నెల్లిమర్ల ఫిబ్రవరి 29 ః(మేజర్ న్యూస్): స్థానిక ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.గురువారం తనిఖీ చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. గోదాములకు వేసిన సీళ్లను, సిసి కెమేరాల ద్వారా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాములవద్ద భద్రతను పటిష్టం చేయాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్డి అనిత, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ ప్రభాకర్, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, డిప్యూటీ తాశిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య 17 శ్రీకాకుళం

## బీజేపీ ప్రచార రథం సిద్ధం

రణస్థలం, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా బీజేపీ అధ్యక్షులు, ఎచ్చెర్ల నియోజకవర్గం కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) గురువారం కపిధ్వజ అనే ప్రచార రథమునకు పూజలు నిర్వహించి శ్రీమహాలక్ష్మమ్మ తల్లి ఆశస్సులు బీజేపీ నాయకులు, కర్యకర్తలుతో బీజేపీ ప్రచార రథాన్ని ప్రారంభించారు. రాబోయే ఎన్నుకలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా సాగాలని, దైవ అశీస్సులతో పాటు ప్రజలు అభిమానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధ్యానం మానసిక పరివర్తనకు సాధనం



(శ్రీకాకుళం /ఎచ్చెర్ల ఫిబ్రవరి 29( మేజర్ న్యూస్):- ధ్యానం మానసిక పరివర్తనకు సాధనం అన్నారు. నూతన యోగా హాల్ ను ప్రారంభించిన రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకటగోపాల ధన బాలాజీ. అనంతరం ప్రొఫెసర్ మాట్లాడుతూ యోగా జీవితంలో జీవన ప్రక్రియగా అలవరచుకోవాలని ప్రతి విద్యార్థినీ విద్యార్థులు నిత్యం యోగా ఆసనాలు, ప్రాణాయామం చేయడం వలన శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. క్యాంపస్ డాక్టర్ శ్రీమతి అరుణ బాలాజీ మాట్లాడుతూ ప్రతి రోజూ ధ్యానం చేయాలని, గత 20 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ధ్యానం చేస్తున్నానన్నారు. పరిపాలన అధికారి ముని రామకృష్ణ మాట్లాడుతూ యోగా మానవ జీవితంలో ఒక అంతర్భాగం కావాలని మానసిక ఉల్లాసంగా ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డీ సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ , డీన్ మోహనకృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, యోగావిభాగపతి ఈశ్వరరావు, అధ్యాపకులు అర్చన, వెబ్ మాస్టర్ దిలీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

**-సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ**



సారవకోట ఫిబ్రవరి 29 మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వంలో అప్పటి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సహకారంతో నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో సారవ కోటకోట జలుమూరు, నరసన్నపేట పోలాకి మండలాల్లో మైనర్ ఇరిగేషన్(నీరు–చెట్టు) మరియు ఇతర నిధుల ద్వారా చెక్ డామ్స్, కాలువల్లో చెరువుల్లో కూడిక తీత, పొలాలకు వెళ్లే మార్గంలో రహదారులు,స్లాబ్ అండ్ పైప్ కల్వర్ట్స్, చెరువు చెరువుల్లో సపట/మధుములు నిర్మాణం చేయటానికి కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందే కానీ సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక స్థానిక శాసనసభ్యులకు డిప్యూటీ సీఎం హోదాలో కీలకమైన రెవిన్యూ / ఆర్ అండ్ బి శాఖలు నిర్వర్తించినప్పటికీ సారవకోట మండల పరిధిలో కేవలం ఒక చెరువు గట్టు కంత కప్పటానికి కేవలం రూ 64,000 మాత్రమే ఏం చేయడం జరిగిందని, టిడిపి ప్రభుత్వం మాత్రమే రైతులకు సంబంధించిన రాయితీతో కూడిన పనిముట్లు, జీరో వడ్డీ రాయితీ మరియు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని దయచేసి ప్రతి రైతు, కౌలు రైతులు విజ్ఞతతో ఆలోచించి రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

# దళితుడనే నెపం తో విద్యుత్ కనెక్షన్ కు అంతరాయం..!

**సచివాలయ సెక్రటరీ ఉద్దేశ్య పూర్వక చర్య..**
**హై కోర్టు ఆర్డర్ కాపీ లు చూపించిన కులం వైపు కొమ్ము..**
**సహకరిస్తున్న గ్రామ సర్పంచ్..**



కంచిలి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) ఫిబ్రవరి 27 : కంచిలి మండల పరిధిలో గల అంపురం పంచాయతీ లో సచివాలయ సెక్రటరీ చర్యలు మిక్కిలి ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. వివరాల్లో కి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా లబ్ది పొంది తద్వారా వచ్చిన కంటెయినర్ కు విద్యుత్ సరఫరా కోసం బడియా నాగేశ్వరావు అనే వ్యక్తి ఎన్.ఓ.సి కోసం పంచాయతీ సచివాలయం సెక్రటరీ జీరు విశ్వనాథం రెడ్డి వద్ద దరఖాస్తు చేయగా, సదరు అధికారి అర్జీ దారుడను కార్యాలయం చుట్టూ తిప్పుతూ చివరికి రెవిన్యూ కంచిలి వారు ఇవ్వొద్దు అని ఆదేశాలు ఇచ్చినట్లు వ్రాత పూర్వకముగా తప్పుడు ఎండార్సు మెంట్ ఇచ్చారు. ఇదేంటని రెవిన్యూ వారికి స. హ. చట్టం ద్వారా వివరాలు కోరితే మేము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వారు జవాబు ఇచ్చారు. తిరిగి సచివాలయం సెక్రటరీ కి అడుగగా "నువ్వు దళితుడవు అయ్యుండి గ్రామ సర్పంచ్ కు అలాగే మా రెడ్డి కులస్తులకు వ్యతిరేకంగా వెళుతున్నావు సెక్రటరీ అయిన నానుండి సర్పంచ్, ఎం.పి.పి వరకు అందరూ మా రెడ్డీలు వున్నారు " నువ్వు అక్కడ వ్యాపారం చేయొద్దు, అలా చేస్తే బలవంతంగా నీ వ్యాపారం ఆపగలం అని సెక్రటరీ తో కలసి గ్రామ సర్పంచ్ బెదిరింపులకు పాల్పడుతున్నారని బడియా నాగేశ్వరావు వాపోయారు. అలాగే రోడ్డు పైన వుండే అనేక చిన్న చిన్న దుఖాణాలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా ఇస్తున్న అధికారులు, ప్రభుత్వ సహాయముతో పెట్టు కున్న దుఖాణం కు అందునా హై కోర్టు ఉత్తర్వులు వున్న స్థలానికి పంచాయతీ సెక్రటరీ సర్పంచ్ అడ్డుపెట్టడంపై అలాగే తనకు ఇంత వరకు జరిగిన నష్టం పై అలాగే ఇతరులతో కలసి సెక్రటరీ చూపిస్తున్న కుల వివక్ష పై ఎం పి డి వో కంచిలి వారి తో పాటు సంబంధిత అధికారులకు భాదితుడు పిర్యాదు చేసాడు. అలాగే తనకు న్యాయం జరగని యెడల సంబంధిత అధికారులతో పాటు ఉద్దేశ్య పూర్వక అలసత్వం, కుల వివక్ష చూపిన అందరి పై క్రిమినల్ చర్యలు తీసుకునేలా న్యాయ స్థానంని ఆశ్రయిస్తానని బడియా నాగేశ్వరావు తెలిపారు.

**రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే**

## టీడీపీ జనసేన కూటమి

**- వైకాపాలో వణుకు మొదలైంది- శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి**




నరసన్నపేట ఫిబ్రవరి 29 మేజర్‌న్యూస్ : నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశం లో నరసన్నపేట టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయని , బుధవారం జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి పాలెస్ దద్దరిల్లిందని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలు యావన్మంది చరమగీతం పాడారని, జనసేన టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభ సూపర్ డూపర్ హిట్ అయిందని ఈ సభ విజయవంతం చూసి వైసీపీ వర్గాల్లో కలకలం ఏర్పడిందని రమణమూర్తి అన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం.టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదు 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాం.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇదిరాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలి

జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారు

టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ. 5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించారు.వైఎస్సార్‌సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడువై నాట్ 175 అంటున్నాడు జగన్ రెడ్డి .ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం, ఆయన ఏం సాధించారు.జాబ్ క్యాలెండర్ ఎక్కడ?, డీఎస్సీ ఎక్కడ?, ఉచిత ఇసుక ఎక్కడ?, వైనాట్ పులివెందుల.. పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదు.ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6ని ప్రవేశపెట్టాం,రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉంది!ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తాం.టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్..టీడీపీ విన్నింగ్..వైకాపా లూసింగ్ అని అన్నారు.ఈకార్యక్రమంలోజిల్లా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడ్రాషన్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, ప్రధాన కార్యదర్శి, గుర్రాల సుశాంత్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు మెండ గౌరి నాయుడు , సభ్యులు యాళ్ల వరుణ్ , తెలుగు యువత సభ్యులు తంగి తరకేశ్వర్ రావు గ, బొచ్చ జయరాం, ముద్దాడ రామక్రిష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చేనేత దుస్తులను ప్రతి సోమవారం ధరించాలి




(శ్రీకాకుళం, ఫిబ్రవరి 29( మేజర్ న్యూస్): చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచాలి, జిల్లాలో ఉత్పత్తి చేయబడిన చేనేత దుస్తులను ధరించాలి అని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు.చేనేత భారతదేశ సాంప్రదాయ కళ, మరియు సంస్కృతిని ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వము వారిచే %ాఅవ ణఱతీశఅ ాఅవ%ాతీశఎఐ% క్రింద పొందూరు కాటన్ వస్త్రములు ఎంపిక కాబడినవి. నేడు ఈ ఆధునీకరణతో పోటీ పడుతూ శ్రీకాకుళం జిల్లా చేనేత ఉత్పత్తులు భారతదేశం మొత్తం ఆకర్షిస్తున్నవి, కావున ఇట్టి మన జిల్లా చేనేత ఉత్పత్తుల అభివృద్ధి కొరకు ఆప్కో కొత్త ఉత్పత్తులు, కొత్త డిజైన్లు, వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్లు, అవసరాలకు తగినట్లుగా రెడీమేడ్ వస్త్రములను అందిస్తుందన్నారు.అలాగే ప్రత్యేకించి వివిధ మార్గాల్లో చేనేత బట్టల విస్తృత వినియోగం కోసం యువతను ఆకర్షించడానికి. %ాూజూ% అన్ని ఉత్పత్తులపై 30% తగ్గింపుతో విక్రయాలు చేస్తున్నారన్నారు.పై నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీకాకుళం జిల్లాలోని జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు, మండల స్థాయి అధికారులు వారి వారి కార్యాలయములో వారి సబార్డినేట్ సిబ్బంది అందరూ ప్రతి సోమవారం శ్రీకాకుళం జిల్లాలో ఉత్పత్తి చేయబడిన చేనేత దుస్తులను ధరించడం ద్వారా చేనేత కార్మికుల జీవన స్థితిని మెరుగుపరుస్తుందన్నారు. కావున, ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రతి సోమవారం చేనేత దుస్తులను ధరించాలని, తద్వారా చేనేత కార్మికుల మనోధైర్యాన్ని పెంపొందిస్తూ వారి ఉత్పత్తులను ప్రోత్సహించవలసినదిగా తెలిపియున్నారు.

## ఏపీ ఎన్జీవో, జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తమ నాయుడు

(శ్రీకాకుళం ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ (ఎన్జీవో జీవో) అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తమ నాయుడు ఎన్నికయ్యారు. రాష్ట్ర చరిత్రలోనే శ్రీకాకుళం జిల్లాకు అతి పెద్ద ఉద్యోగ సంఘంలో కీలకమైన పదవి లభించింది. నాలుగు దశాబ్దాల పైగా ఉద్యోగ జీవితంలో ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నేతగా, జిల్లా నేతగాను వివిధ హోదాల్లో పనిచేసిన పురుషోత్తమ నాయుడుకు రాష్ట్ర కార్యదర్శి పదవి వరించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన నాలుగు పర్యాయాలు రాష్ట్ర ఉప అధ్యక్షులుగా నాలుగు పర్యాయాల సాహధ్యక్షులుగా పనిచేశారు . అధ్యక్షులుగా ప్రస్తుతం పని చేస్తున్న బండి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కావడంతో తాజా ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా శివారెడ్డిని ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తమ నాయుడిని ఎన్ను కున్నారు. ఈ అసోసియేషన్లో ప్రధాన కార్యదర్శి పదవి శ్రీకాకుళం జిల్లాలో గాని ఉత్తరాంధ్రలో గాని గతంలో ఎన్నడూ దక్కలేదు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం వెంటనే అమలు చేయాలి

## (సిఐటియు) ఆధ్వర్యంలో రెండవ రోజురిలే నిరాహార దీక్ష.

నరసన్నపేట ఫిబ్రవరి 29 (మేజర్ న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం వెంటనే పునరిద్ధరించాలని లేకపోతే పోరాటాలు తీవ్ర తరం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. ఆదినారాయణమూర్తి,నరసన్నపేట నియోజకవర్గ కార్యదర్శి తర్ల.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గురువారం నరసన్నపేట పాత బస్టాండ్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వెంటనే పునరుద్ధరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నిర్మాణ యజమానులు చెల్లించే సంక్షేమ నిధిని కార్మికుల సంక్షేమ పథకాలు కోసమే ఖర్చు చేయాలని, పెండింగ్ క్లైములు వెంటనే పరిష్కరించాలని కోరుతూ 2వ రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నున్న సుమారు లక్షమంది నిర్మాణ కార్మికుల కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ చట్టం అమలును గత సెప్టెంబర్ 2020 లో మెమో 1214 జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని విమర్శించారు. దీని ఫలితంగా జిల్లాలో సుమారు 8 వేల కార్మికుల క్లెయిమ్లు అపరిష్కృతంగా ఉండిపోయాయని అన్నారు. నిర్మాణ కార్మికులకు తీవ్ర అసంతృప్తితో పోరాటం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ ఖజానాపై పైసా కూడా భారం పడకుండా, నిర్మాణ యజమానుల నుండి నిర్మాణ విలువలో ఒక 1% సెస్ రూపంలో వసూలు చేసిన వేలాది కోట్ల రూపాయలు నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని చట్టం చెప్తోందని, సుప్రీంకోర్టు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించిందని అన్నారు. చట్ట విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు సెస్ నిధిని మళ్ళించడం దుర్మార్గమైన చర్యని



విమర్శించారు.ఇప్పటికే వివిధ కారణాలవల్ల నిర్మాణ కార్మికులు చేతి నిండా పని లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ,ప్రస్తుత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలందరి కోసం ఉద్దేశించబడినవి,రాష్ట్ర ఖజానానుండి చెల్లింపబడుతున్నఈ పథకాలకు ఖజానాపై ఎటువంటి భారం లేకుండా కేవలం నిర్మాణ కార్మికుల కోసమే ఉద్దేశించబడిన సంక్షేమ చట్టం ఒకదానికొకటి ప్రత్యామ్నయం కాదన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని చట్టాన్నేరద్దు చేసే ఆలోచన చేసిందని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం తెలియజేసిన తీవ్ర నిరసన ఫలితంగా వెనక్కి తగ్గిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం2020 లో జారీ చేసిన మెమో 1214 వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే చెల్లించాలని,నిర్మాణ యజమాని నుండి వసూలు చేసిన సెస్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించరాదని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే నిర్మాణ కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో ప్రకటించి అమలు దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో సిమ్మ ఉమా ,పైల రాము,వాన అప్పారావు, బోర సూర్యనారాయణ వై కామేశ్వరి ఎల్ గణమ్మ, ఆర్ తౌడు, ఆర్ రాజారావు, జి భువాజి, పి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలోనే సుపరిపాలన అందుబాటులోకి

## ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్.. గ్రామీణ ప్రాంత ప్రజలు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు అందుకుంటూ అవస్థలకు లోను కాకుండా ఉండేందుకు సచివాలయాల వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చి దేశంలోనే ప్రత్యేక గుర్తింపును పొందాలని ఏర్పాటుతో లంచాలకు తావులేని సకాలంలో పనుల పరిష్కారం గ్రామాలకు జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగ జోగారావు అన్నారు. గురువారం మండలంలోని పుట్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాల భవనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి పనులకు సుదూర పట్టణ ప్రాంతాలకు వెళ్లి 10 మార్లు తిరిగి విసుగెత్తి వేసారి ఆర్థికంగా వ్యయ ప్రయాసలకు వచ్చి పనులు చేసుకునే వారిని ఆ పరిస్థితి లేకుండా గ్రామస్థాయిలోనే అన్ని సేవలు అందుబాటులో అందే విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. దాదాపు 72 రకాల సేవలు సచివాలయాల ద్వారా పొందే వెసలపాటు కల్పించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి బలగ రేవతి ఎంపీపీ శోభారాణి వైఎస్ఆర్సిపి నాయకులు స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు పాల్గొన్నారు.

పనుల పురోగతి వేగం పెంచాలి.. ఎమ్మెల్యే.

గురువారం పార్వతీపురం పట్టణంలోని 20,21 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించారు. జోగారావుకు ఆయా వార్డుల ప్రజలు నీరాజనాలు పలుకుతూ ఘనంగా స్వాగతించి హారతులు ఇవ్వడం కనిపించింది. వార్డుల్లో ఉన్న సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కార దిశగా విని వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో ముచ్చటించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వడం ప్రజల అర్షద్వానాలకు అందుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ లావు నీటి సమస్యలపై అధికారులను ఆ వేసవి కాలం అయినందున తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎక్కడ లోటుపాట్లు వచ్చిన తత్వాలు పరిష్కారం కోసం స్పందించాలని ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనులు జరుగును పరిశీలించి సంబంధిత గుత్తేదారులకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఆయనతోపాటు మున్సిపల్ ఫ్లోర్ లెటర్ మంత్రి రవికుమార్ సచివాలయ కన్వీనర్లు చందానానందు సామల అరుణ, వైఎస్ఆర్సిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాచేరు నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి

వి. మాడుగుల, ఫిబ్రవరి 29 మేజర్‌న్యూస్:శతాబ్ది కాలం నాటి నుండి కలగానే మిగిలిన తాచేరునదిపై వంతెన ఎట్టకేలకు నిర్మాణానికి ఎట్టకేలకు నోచుకోనుంది. రూ.3.40 కోట్ల రూపాయల పిఎంజిఎస్‌వై నిధులతో మాడుగుల నుండి సాగరం కాలనీ దారిలో వెళ్లే 1.5 కిలో మీటర్ల పొడవున వంతెన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మించనున్న ఈ వంతెన ద్వారా 20 గ్రామల ప్రజలకు రాకపోకలకు ఆటంకం లేకుండా ఉండనుందన్నారు. ఈ నదిపై వంతెన నిర్మాణ పనులను మంత్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారికి సూచన చేశారు. ఈ నిర్మాణంలో పనిచేసే కార్మికులకు మేమున్నామని, అండగా నిలిచి, గ్రామస్తులందరూ తోడుగా నడవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మాడుగుల గ్రామంలో రూ.9.92 కోట్ల నిధులతో నిర్మించిన ఇంటింటికి కుళాయిలను ప్రారంభించారు. తాటిపర్తి గ్రామంలో 23.94 లక్షల



రూపాయల వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, ఆవరణ మొక్కలను నాటారు. అనంతరం సాగరం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాజారాం, మండల పార్టీ అధ్యక్షులు రామ ధర్మాజ, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సాలూరులో ఆర్ అండ్ బి అతిథి గృహం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



సాలూరు/పాచిపెంట, ఫిబ్రవరి 29 : సాలూరులో ఆర్ అండ్ బి అతిథి గృహం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. సాలూరు, పాచిపెంట మండలాల్లో గురువారం పర్యటించిన ప్రాజెక్టు అధికారి పలు అంశాలను తనిఖీ చేశారు. 10 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేసి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. పాంచాలి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి పోలింగ్ కేంద్రం 117లో ప్యాచ్ వర్క్, కిటికీలు, బాత్ రూం, పెయింటింగ్, విద్యుత్, తాగునీరు పనులు పది రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీవాల పెంపకం లో శాస్త్రీయ యాజమాన్య మెలకువలపై అవగాహన సదస్సు



వి. మాడుగుల, ఫిబ్రవరి 29 మేజర్‌న్యూస్:మాడుగుల వైయస్సార్ అగ్రి ల్యాబ్ ఆవరణలో మాడుగుల ఏరియా పశు వైద్య శాల పరిధిలో ఉన్న చీడికాడ, మాడుగుల మండలాల పశు వైద్యాధికారులు, పారా వెట్ సిబ్బంది, పశు సంవర్ధక సహాయకులు మరియు గోపాలమిత్రలతో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో గురువారం జీవాల పెంపకం లో శాస్త్రీయ యాజమాన్య మెలకువలపై పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.నరసింహులు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా లింగ నిర్ధారిత వీర్యం, పశు విజ్ఞాన బడుల నిర్వహణ, రైతు భరోసా కేంద్రాల గ్రేడింగ్, 1962 అంబులెన్సు సేవలు, మిల్క్ యాక్ట్ మొదలైన శాఖపరమైన అంశాలపై 2 మండలాల డాక్టర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడు, పశు వైద్యాధికారులు, పారా వెట్ సిబ్బంది, పశు సహాయకులు మరియు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# కుమిలి ద్వాదశ దేవాలయం



పూసపాటిరేగ : మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయాల్లో వేంచేసి ఉన్న దేవేరుల కళ్యాణాలు మార్చి 20 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా మార్చి 2న ముత్తయిదుగులతో గోధుమ రాయిని పసుపు దంచే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుములే ద్వాదశ దేవాలయంలో శ్రీ సూర్యనారాయణ మూర్తి సమేత ఉషా ఛాయాదేవి, రమాదేవి సమేత శ్రీ సత్యనారాయణ మూర్తి, రాధా రుక్మిణి సమేత కృష్ణుని కళ్యాణాలతో పాటు పద్మావతి శ్రీనివాసునికి కళ్యాణాలతో పాటు సీతారాముల కళ్యాణాలు ఒకే వేదికపై నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే దేవేరుల కళ్యాణాలను దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ అధికారులు స్పష్టం చేశారు.

## నేడుపిట్టలమెట్టబిటీరహదారి నిర్మాణముకుశంఖుస్థాపన

### ఎంపీపీ రామారావు వెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి29, మేజర్‌న్యూస్‌: మండలం లోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టల మెట్ట గ్రామ తారురోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు పాముల పుష్పశ్రీవాణి శంకుస్థాపన చేయనున్నారని మండల పరిషత్‌ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడించారు. ఈ మేరకు గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం శ్రీకాకుళం ఆర్‌ అండ్‌ బి రహదారి జంక్షన్‌ నుంచి పిట్టలమెట్ట గ్రామము వరకు తారురోడ్డు నిర్మాణం నిమిత్తం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి నిధులు మంజూరు చేయడం జరిగింద న్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌ లు, యంపీటీసీ సభ్యులు, నాయ కులు ,కార్యకర్తలు, మరియు సచివాలయం కన్వీనర్‌ లు, గృహసారథులు వాలంటీర్లు ఈ కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఉద యం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలి పారు.

## పల్స్‌పోలియోవిజయవంతంచేయాలి



గరుగుబిల్లి, ఫిబ్రవరి29, మేజర్‌ న్యూస్‌: మార్చి మూడవ తేదీన నిర్వహించనున్న పల్స్‌ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల పరిషత్‌ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పల్స్‌ పోలియో కార్యక్రమం పై వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఎంపిడివో మాట్లా డుతూ సమన్వయంతో పల్స్‌ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్‌ కె కె సాగర్‌ వర్మ, డాక్టర్‌ సంతోష్‌ కుమార్‌ లు మాట్లాడుతూ ఐదుసంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్‌ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేయడం జరుగు తుందన్నారు. ఈమేరకు పిల్లలకు పల్స్‌ పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో పల్స్‌ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పల్స్‌ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యాచ రణ చేశామన్నారు. లక్ష్యానికి మించి పల్స్‌ పోలియో చుక్కల ను వేయా లని వైద్య సిబ్బందికి సూచిం చారు. ఈసమావేశంలో వైద్య సిబ్బంది చింతాడ ఉదయకు మారి ,తదితరులు పాల్గొన్నారు

## పిల్లల రోజువారి హాజరు శాతంనుపెంచాలి

### రాష్ట్రసహాయ సహితవిద్య సమన్వయకర్తఅమ్మినాయుడు



గరుగుబిల్లి, ఫిబ్రవరి29, మేజర్‌ న్యూస్‌: రోజువారి పిల్లల హాజరు శాతమును పెంచాలని రాష్ట్ర సహాయ సహిత విద్య సమన్వయకర్త ఎన్‌ అమ్మినా యుడు అన్నారు. మండల కేంద్రంలోని విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ఉన్న దివ్యా%శీ%గుల పాఠశాల (భవితకేంద్రం) ను గురువార%శీ% పార్వతీపురం మన్యం జిల్లా సహిత విద్య సమన్వయకర్త పి భానుమూ ర్తితో కలిసి ఆకస్మికంగా సంద ర్శించారు. ఈసందర్భంగా ఆయన రోజువారీ పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, ఫిజియో థెరపీ, సేవల రికార్డ్స్‌ మరియు దివ్యాంగులు పిల్లలకు ప్రతి సంవత్సరం వచ్చే అలవెన్సు రిజిస్టర్స్‌ లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల యొక్క రోజువారి హాజరు శాతాన్ని పెంచాలని ఐ సి ఆర్‌ టి యర్రా వీర్రాజు కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె కొండలరావు ఐసిఆ ర్‌ టి యర్రా వీర్రాజు, తది తరులు పాల్గొ న్నారు

## ఘనంగాశ్రీఅనగాదేవిసహిత జైగురుదత్తహోమములు

### శ్రీషిరిడిసాయిబాబాఆలయంలోప్రత్యేకపూజలు

### భక్తులకుఅన్నసమారాధన కార్యక్రమము



గరుగుబిల్లి, ఫిబ్రవరి29, మేజర్‌ న్యూస్‌:మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము శ్రీ అనగాదేవి సహిత జైగురుదత్త హోమము లు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ,కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడిసాయి బాబాకువిశేష అర్చనలు అభిషే కములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో వీరఘట్టంకు చెందిన ప్రము ఖ యజ్ఞయాగ కర్త,అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్‌ వి ఎల్‌ ఎన్‌ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారా లతో శ్రీ అనగాదేవి సహిత జైగురుదత్తహోమ ములను నిర్వహించారు. అదే విధముగా ఈ హోమములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలకడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతా యని తెలిపారు. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీని వాసరావు శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హోమములను నిర్వహిం చడంజరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవ స్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు.అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమ మును నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు

## ఉపాధిపనులుజరిగేప్రదేశంలో కనీస సౌకర్యాలుకల్పించాలి

### ఉపాధి పథకం జెఈ దొడ్డ శ్రీనివాసరావువెల్లడి



గరుగుబిల్లి ,ఫిబ్రవరి 29 ,మేజర్‌ న్యూస్‌: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు చేపడుతున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉందని మండల ఉపాధి హామీ పథకం జె ఈ దొడ్డ శ్రీనివాస రావు అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం, పిట్టలమెట్ట, గ్రామపంచాయ తీల్లో జరుగు తున్న సాగునీటి చెరువు అభి వృద్ధి పనులను గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొన్న వేతన దారులకు సంబంధించిన మస్టర్లను తనిఖీ చేశారు. తనం జెఈ శ్రీని వాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత ప్రారంభమైనందున పనులు జరిగే ప్రదేశంలో మంచినీటి సౌకర్యం కల్పించడం తో పాటు టెంట్లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఉపాధి హామీ పనుల్లో వేతన దారులు ఒకరికి బదులు ఇంకొకరు హాజరు కావద్దని పేర్కొన్నారు. ముందుగా ఇచ్చిన కొలతలు ప్రకారంగా రెండు పూటలా పనులు చేపట్టాలన్నారు. అదే విధంగా వేతన దారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనము అందేలా పనులు చేపట్టాలన్నారు. ప్రస్తు తం ఎండల తీవ్రత ప్రారంభం కావడంతో పనులు జరిగే ప్రదేశంలో విధిగా టెంట్ల ను వేయాల్సి వుందన్నారు.ఈ పరిశీలనలో ఉపాధి హామీ పథ కం క్షేత్ర సహాయకులు గాడి వెంకట నాయుడు ఉన్నారు

## సర్వజన ఆసుపత్రిలో గిరిజనుల వైద్యానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు కోసం ప్రయత్నిస్తా

### గిరిజన విద్యార్థుల వరుస మరణాలపై

### అధ్యయనానికి సిఫారసు బీ

### ఎస్‌.టి.కమిషన్‌ చైర్మన్‌ డా.డి.వి.జి.శంకరరావు

### సాలూరు రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ



విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 29 ః(మేజర్‌ న్యూస్‌):వైద్యం కోసం గిరిజనులు చేరిన వెంటనే వారికి మెరుగైన సత్వర సేవలు అందించేందుకు వీలుగా స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఒక ప్రత్యేక సెల్‌ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి సూచిస్తానని రాష్ట్ర షెడ్యూల్డు తెగల కమిషన్‌ చైర్మన్‌ డా.డి.వి.జి.శంకరరావు చెప్పారు. యీ సెల్‌ ఏర్పాటు ద్వారా ప్రత్యేక వైద్య(రిఫరల్‌) సేవలు పొందేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే గిరిజనులకు సత్వర వైద్యసేవలు అందడంతో పాటు వారికి అందించే వైద్యసేవలపై ప్రత్యేక శ్రద్ధ వహించే అవకాశం వుంటుందన్నారు. ఈ సెల్‌లో గిరిజనులు వివిధ వైద్య అవసరాలకోసం నమోదైనపుడు వారు ఎలాంటి వ్యాధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారో తెలుసుకొని వాటిని నివారించడం కోసం ముందస్తు చర్యలు చేపట్టే అవకాశం కూడా ఏర్పడుతుందన్నారు. విశాఖపట్నంలోనూ, పార్వతీపురం ఆసుపత్రిలోనూ ఇటువంటి సెల్‌లు ఏర్పాటు చేశారని, వీటివల్ల మంచి ఫలితాలు వుంటున్నాయని చెప్పారు.సాలూరు మండలం విజయరాంపురం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పెళ్లి వ్యాన్‌ బోల్తాపడిన ఘటనలో గాయపడి స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తొమ్మిది మంది గిరిజనులను ఎస్‌.టి.కమిషన్‌ ఛైర్మన్‌ గురువారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న గిరిజనుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సహాయం గురించి తెలుసుకోవడంతోపాటు అక్కడి వైద్యులతో మాట్లాడి ప్రమాద బాధితులకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రమాద బాధితులందరికీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతోందని సంతృప్తి వ్యక్తంచేశారు. బాధితులకు మరింత వైద్యసేవలు అందించేలా ఐటిడిఏ, ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామన్నారు.అనంతరం ఎస్‌.టి.కమిషన్‌ చైర్మన్‌ మీడియాతో మాట్లాడుతూ పలు జిల్లాల్లో గిరిజన విద్యార్థుల మరణాలు ఇటీవలి కాలంలో వరుసగా సంభవిస్తున్నాయని, తాను కూడా పలు ప్రాంతాలను సందర్శించానని చెప్పారు. అయితే ఈ మరణాలన్నీ ఒకే కారణంతో జరగడం లేదని, వేర్వేరు కారణాలతో సంభవిస్తున్నట్టు తెలుస్తోందని చెప్పారు. గిరిజన విద్యార్థుల మరణాలకు కారణాలను తెలుసుకొని వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా నివారించేందుకు వైద్య నిపుణులు, విద్యా రంగ నిపుణులతో కమిటీ వేసి సమగ్ర అధ్యయనం జరిపించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరనున్నట్టు చెప్పారు. దీనివల్ల దీర్ఘకాలిక ఫలితాలు వుంటాయన్నారు. యీ పర్యటనలో ఆర్‌.ఎం.ఓ. డా.సురేష్‌, కమ్యూనిటీ మెడిసిన్‌ విభాగం హెచ్‌.ఓ.డి. డా.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముఖలింగేశ్వర స్వామి వారి దేవస్థానం 60 రోజుల ఆదాయం



జలుమూరు ఫిబ్రవరి 29,మేజర్‌ న్యూస్‌ :జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఉన్న శ్రీ స్వామివారి హుండీ ఆదాయం లెక్కించగా 29-12-23 నుండి 29-02-24 వరకు అనగా 60 రోజులకు గాను రూ. 218155 /- రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో పి ప్రభాకర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ కార్యాలయం నుండి సినియర్‌ అసిస్టెంట్‌ శ్రీ జి.వి. బి. ఎస్‌. రవికుమార్‌, ఆలయ అర్చకులు సిబ్బంది మరియు సత్య సాయి సేవా సంఘం వారు తదితరులు పాల్గొన్నారని ఆలయ ఈవో తెలిపారు.

# తాము చేస్తున్న అభివృద్ధి వల్లనే తమ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్:తాము చేస్తున్న అభివృద్ధి, అందుబాటుతనం వల్లనే తమ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు బొబ్బాది పేటలో మాజీ కౌన్సిలర్లు బొబ్బాది త్రినాధరావు, బొబ్బాది విజయలక్ష్మి, కర్రోతు అప్పారావు, సీతం నాయుడు తదితరులు కోలగట్ల సమక్షంలో వైసిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు వేసిన కోలగట్ల వీరభద్రస్వామి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోలగట్ల సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి కోలగట్ల మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ సేవలందించిన మాజీ కౌన్సిలర్లు బొబ్బాది త్రినాధరావు, బొబ్బాది విజయలక్ష్మి తో పాటు మరి కొంతమంది వైసిపి లో చేరడం శుభపరిణామం అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో అనునిత్యం ప్రజల కోసమే పరితపిస్తూ వారి కష్టసుఖాలలో భాగస్వామ్యం అయ్యానని అన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో కూడా ప్రజలకు అండగా నిలిచామన్నారు. అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించి ప్రజలకు చేరువయ్యామన్నారు. మరీ ముఖ్యంగా ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీర్చగలుగుతున్నామని చెప్పారు. అందువలనే పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు. బీసీ కాలనీ ఉడా కాలనీ బొబ్బాది పేట ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీకి బలమైన వ్యక్తిగా ఉన్న త్రినాధరావు కుటుంబం తమ పార్టీలోకి రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు రాష్ట్రంలో అవినీతి రహితంగా పారదర్శకంగా పాలన సాగుతోంది అన్నారు. ఇదే రేపటి ఎన్నికలలో విజయానికి సోపానంగా నిలవనున్నాయని అన్నారు. తన జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా సత్య దూరమైనవని ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. అందువల్లనే తనకు ఇంతటి ప్రజాబలం ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికలలో మరోసారి తనకు అవకాశం ఇచ్చినట్లయితే నగరాన్ని సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వైసీపీలో చేరిన బొబ్బాది త్రినాధరావు మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితుడినయ్యానని అన్నారు .కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. తనతో పాటు కుటుంబ సభ్యులు ఇతర ముఖ్య నాయకులు కూడా వైసిపి తీర్థం పుచ్చుకున్నారన్నారు. కోలగట్ల గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్,జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ వి.ఎస్ ప్రసాద్ , స్థానిక కార్పొరేటర్ తొగురోతు సంధ్యారాణి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు నారాయణ అప్పుడు రమణ తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ఎంఇ సర్వేకు ప్రజలు సహకరించండి

## మర్చి 1నుండి 20 వ తేదీ వరకు సర్వే

## -జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవాణిధర్



పాడేరు,ఫిబ్రవరి 29:మేజర్ న్యూస్ :జిల్లాలో మార్చ్ ఒకటవ తేదీ నుండి 20వ తేదీ వరకు చేపడుతున్న సూక్ష్మ, చిన్న,మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవాణిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వే ద్వారా యమ్ యస్ యమ్ఈల పని తీరును మెరుగు పరచడం, అభివృద్ధిని వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ ఆనే స్కీమును ప్రకటించిందని, ఏపీ యమ్ యస్ యమ్ఈ వన్ అనే ఏకీకృత పోర్టల్ ను కూడా ప్రారంబించడం జరిగిందని తెలిపారు.ర్యాంప్ లో ఒక అంశమైన యమ్ యస్ యమ్ఈల ఫార్మలైజేషన్ లో భాగంగా రాష్ట్రంలోని అన్ని యమ్ యెస్ యెమ్ఈలను సర్వే చేయడం కోసం ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా వస్తువుల తయారీ, సేవ, వాణిజ్య రంగాలలోని అన్ని యెమ్ యెస్ యెమ్ఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ పామ్ లోనికి తీసుకువచ్చి ఏపీ యమ్ యెస్ యమ్ ఈ వన్(%ూౌ మీవీజు ూఅవ%) పోర్టల్ కు అనుసంధానించడం జరుగుతుందన్నారు. నమోదు కాని వ్యాపారాలను ఉద్యం లేదా ఉద్యమ అసిస్ట్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం యమ్ యస్ యమ్ ఈ సర్వే అండ్ సపోర్ట్ (%మీవీజు ూబతీజవఎ ఑ ూబజూజూశీతీ%) అనే మొబైల్ ఆప్ ను రూపొందించడంజరిగిందన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని యెమ్ యస్ యమ్ఈల డేటా బేస్ ను అభివృద్ధి చేయడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, మహిళలు, ఎస్టీ, ఎస్సీ పారిశ్రామికవేత్తల నైపుణ్యాలను అభివృద్ధి పరచటం మొదలైన సేవలను యమ్ యస్ యమ్ఇలకు కల్పించడం జరుగుతుందని, సర్వేలో గుర్తించిన నమోదు కాని యమ్ యస్ యమ్ఈలకు అవగాహన శిబిరాలను నిర్వహించి ఉద్యం లేదా ఉద్యం ఆసిస్ట్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందేందుకు అర్హత లభిస్తుందని, బ్యాంకు రుణ సదుపాయాలు సులభతరం అవుతాయని, యమ్ యెస్ యెమ్ఈల సమాధాన పోర్టల్ తో అనుసంధానించడం ద్వారా చెల్లింపులలో ఆలస్యం నివారించవచ్చని తెలిపారు. యమ్ యస్ యమ్ఈ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు సర్వే టీమ్ కు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయవలసినదిగా శ్రీవాణిధర్ కోరారు.

# ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు, సీతం కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




విజయనగరం టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు, సీతం కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సీతం , సత్య డిగ్రీ కళాశాలకు చెందినఎన్.సి.సి. మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు 50 యూనిట్లను,మరో 50 యూనిట్లను ఇరు కళాశాలల విద్యార్థులు రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ కేసలి అప్పారావు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి అని పిలుపునిచ్చారుఅలాగే విజయనగరం ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ డాక్టర్ బి.వెంకటరావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రమాద సమయాల్లో రక్తం కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు రక్త దానం చేసిన ఎన్.సి.సి క్యాడెట్స్, విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్.టి.డి.వి.ఎ.నాయుడు, శ్రీమతి సి.హెచ్.వెంకటలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ఎన్.సతీష్ కుమార్ , ఎన్.సి సి అధికారులు లెఫ్టినెంట్ మజ్జి. వరలక్ష్మి కెప్టెన్ ఎమ్. సత్యవేణిలెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, కేర్ టేకర్ ఉదయ్ కిరణ్, సి.ఎస్. ఓ కె.సత్యనారాయణ,డాక్టర్ శైలజ, కౌన్సిలర్ అప్పలనాయుడు, ల్యాబ్ సిబ్బంది మురళి, శేఖర్, లాల్ బి సిస్టర్, శారద, ప్రవీణ , ఎన్.సి.సి క్యాడెట్స్ మరియు విద్యార్దులు పాల్గొన్నారు

# బిటి రహదారికి డిప్యూటీ స్పీకర్ శంకుస్థాపన



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్:నగరంలోని 39వ డివిజన్ అలకానంద కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బిటి రహదారికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. ఈరోజు ఆ ప్రాంతానికి చేరుకున్న ఆయనకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. తమ డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న డిప్యూటీ స్పీకర్ కు స్థానికులు మహిళలు అభినందనలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం జోనల్ ఇన్చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో అభివృద్ధి అంటే ఏంటో స్పష్టంగా చూపించారన్నారు. ఎన్నడూ లేనంత అభివృద్ధి సుందరీకరణ పనులు ఆశించిన దానికన్నా ఎక్కువగా జరిగాయన్నారు. చేసిన అభివృద్ధి పనులకు అభినందించాల్సింది పోయి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. ప్రతి డివిజన్లో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ఆయన చేసిన కృషి మరువరానిదన్నారు. ఇదంతా తమ డివిజన్ ప్రజల అదృష్టమని అన్నారు. స్థానిక కార్పొరేటర్ వింత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు 15 లక్షల రూపాయలతో బీటీ రహదారిని ఏర్పాటు చేయడం అలాగే కల్వర్టును కూడా నిర్మించడం సంతోషదాయకమన్నారు. ఇటువంటి శాసనసభ్యుడు ఏ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ అండగా నిలవాలని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే వీరభద్ర స్వామిలాంటి వ్యక్తులను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జోనల్ ఇంచార్జ్ కోలగట్ల తమన్న శెట్టి ,డిప్యూటీ మేయర్ లయాయాదవ్, కార్పొరేటర్ పిన్నింటి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

## టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను



పాయకరావుపేట ఫిబ్రవరి 29 మేజర్ న్యూస్.రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని అందుకోసం ప్రతి ఒక్కరు టిడిపికి ఓటు వేసి గెలిపించాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను అన్నారు.ఈ మేరకు పట్టణంలో మెయిన్ రోడ్ లో ప్రతి గడపకు తిరుగుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాల క్యాలెండర్లు పంపిణీ చేశారు.అధికారంలోకి రాగానే టిడిపి సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిరుకూరి పేర్రాజు,ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీకి కుర్చీలు వితరణ చేసిన విశాలాక్షి

విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 29(మేజర్ న్యూస్):ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం జిల్లా శాఖ వారికి నా వూరు విజయనగరం సేవా సంస్థ అధ్యక్షురాలు గుమ్మలూరి విశాలాక్షి ఆరు బ్లడ్ డోనార్ కుర్చీలు సామాజిక సేవా కార్యకర్త నాలుగు ఎస్ ల రాజు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేఆర్డి ప్రసాద్ రావు చేతులు మీదుగా గురువారం అంద జేశారు.సామాజిక సేవా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని రెడ్ క్రాస్ చైర్మన్ అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు నా ఊరు



విజయనగరం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి జి. విశాలాక్షి ఎప్పుడూ ముందుంటుందని నాలుగు ఎస్ ల రాజు అభినందిచారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి కె. సత్యం. రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బ%శీ%ది రాము తది తరులుపాల్గొన్నారు

# ఉత్తరాంధ్ర ద్రోహి కొణతాల



విశాఖపట్నం, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి మాట్లాడే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అమరావతే రాష్ట్రానికి ఏకైక రాజధాని అని చెప్పడం ఈ ప్రాంతానికి ద్రోహం చేసినట్టేనని ఉత్తరాంధ్ర ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర బెనర్జీ విమర్శించారు. గురువారం అయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే విశాఖ రాజధాని అయితేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జనసేనలో చేరి కొణతాల ఉత్తరాంధ్రకు వ్యతిరేకంగా మాట్లాడం ఆయన అవకాశవాదానికి నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని రంగాల్లోనూ వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే విశాఖ రాజధాని అయితేనే సాధ్యమవుతుందని, ఈ నగరం అభివృద్ధితోనే ఉత్తరాంధ్ర నుంచి వలసలు నిరోధించవచ్చని అభిప్రాయపడ్డారు. అయిదారేళ్లుగా ఉత్తరాంధ్ర సమస్యలపై మాట్లాడి ఇప్పుడు విశాఖకు వ్యతిరేకంగా మాట్లాడి కొణతాల ఉత్తరాంధ్ర ద్రోహిగా మారారని బెనర్జీ దుయ్యబట్టారు.

# ప్రాణదాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

## అంతుచిక్కని వ్యాధితో ఆరేళ్ల చిన్నారి ఆర్తనాదాలు

## అదే నమ్మకంతో వారికి భరోసా ఇచ్చాము

## బాధితునికి కుటుంబానికి 20,000 అందజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం, ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్:ఎంతోమంది పేదలకు ప్రాణదాత చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఉన్న నమ్మకంతో బాధిత కుటుంబాలకి అండగా నిలవగలుగుతున్నామని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ప్రజా దర్బార్లో వచ్చిన సమస్యలపై తక్షణమే స్పందిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఆరు ఏళ్ల చిన్నారిని ఆరోగ్యపరంగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే వాసుపల్లి ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళ్తే 39వ వార్డు తొంసన్ స్ట్రీట్ ముస్లిం కులానికి చెందిన జోయా మహమ్మద్ (6) చిన్నారి తల్లిదండ్రులు వచ్చిన జబ్బు ఏంటో తెలియక ఉన్నదంతా అమ్ముకొని ఆసుపత్రికి కట్టారు. చివరికి చేసిందేమీ లేక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను ఆశ్రయించగా ఆయన గురువారం ఇంటికి వచ్చి రూ.20,000 ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ చిన్నారి పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఎంతోమంది పేదలకు ప్రాణదాత చేసిన జగనన్న పై ఉన్న నమ్మకంతో వారికి భరోసా కల్పించమన్నారు. తప్పకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఆ చిన్నారి పడుతున్న ఇబ్బంది పట్ల వారి దృష్టికి తీసుకువెళ్తామని వెల్లడించారు. తల్లిదండ్రులు ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ ఆస్తులు అమ్ముకొని మరి మందులకు ఖర్చుపెట్టిన అంతుచిక్కనీ వ్యాధితో ఆ చిన్నారి అలా అరుస్తూనే ఉంటుంది. పైగా బ్రెయిన్ ఎదుగుదల లేక, కళ్ళు కనిపించక ఆ చిన్నారి పాడే బాధ తల్లిదండ్రులు అనుభవిస్తున్న వేదన వర్ణాతీతం అన్నారు. తప్పకుండా ఆ కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వాసుపల్లి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ షరీఫ్, %ాఖమీా% చైర్మన్ కొల్లి సింహాచలం, స్టేట్ డైరెక్టర్ సబీరా బేగం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, 39 వ వార్డు వైసీపీ ముస్లిం నాయకులు ఖాజావల్లి, రఫీ, షబ్బీర్, అనీష్, సలీం, తదితరులు పాల్గొన్నారు

# నేడు పాడేరు ఐటిడిఎలో స్పందన

పాడేరు,ఫిబ్రవరి 29,మేజర్ న్యూస్,మార్చ్ ఒకటవ తేదీ శుక్రవారం పాడేరు ఐటిడిఎలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగు తుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన కార్యక్రమానికి విజ్ఞప్తులు అందించదలచిన ప్రజలు గమనించి స్పందనకు హాజరై విజ్ఞప్తులు అందజేయ వచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా జిల్లా అధికారులందరూ ఉదయం 10.00 తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# గాజువాక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం ఫిబ్రవరి 29, మేజర్‌న్యూస్: గాజువాక ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 6వ జోన్ గాజువాకలోని 64, 66, 67 వార్డుల పరిధిలోని సుమారు రూ. 228.49 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీలకు అతీతంగా నగరములో ప్రతి జోన్లలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, గాజువాక ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని అందుకు గాజువాక ప్రాంతానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. 64వ వార్డు పరిధిలో యాతపాలెం, గుడ్లవానిపాలెం, దెబ్బపాలెం, యారాడ తదితర ప్రాంతాలలో సుమారు రూ.79.92 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, సిసి ప్లాట్ ఫామ్, కల్వర్టుల నిర్మాణానికి, 66వ వార్డు లోని కైలాస నగర్ లో సుమారు రూ.49.90 లక్షల వ్యయంతో వి.ఆర్.సి.సి రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి, 67వ వార్డులోని పెంటయ్య నగర్, సాయిరాం నగర్, జోగువానిపాలెం తదితర ప్రాంతాలలో సుమారు రూ.98.67 లక్షల వ్యయంతో సిసి మెట్లు మార్గం, రోడ్లు, కాలువలు, కల్వర్టుల కు శంకుస్థాపన చేశామని తెలిపారు.అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక పారిశ్రామిక ప్రాంతమైనందున ఇక్కడ ప్రజలు అనేక ప్రాంతాల నుండి వచ్చి జీవనోపాధి పొందుతున్నారని వారికి కనీస మౌలిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వ సారథ్యంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గాజువాక అభివృద్ధి కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేసి అభివృద్ధి చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో పాటు కార్పొరేటర్లు దల్లి గోవిందరావు, ఇమ్రాన్ మహ్మద్, పల్లా శ్రీనివాస్, గాజువాక వై.ఎస్.ఆర్.సి.పి సమన్వయకర్త ఉరుకుటి చందు, డి.సి.యం.ఐ చైర్ పర్సన్ చిన్నతల్లి, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ లో పలు కార్యక్రమాలపై సమాచార హక్కు చట్టం



భీమునిపట్నం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 29: భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెలియజేయాలని మామిడి.కన్నారావు పంచాయితీ డిఈ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాళ్లవలస పంచాయతీలో సర్వే నంబర్ 206లో గెడ్డ పోరంబోకు ఉంది.ఈ గెడ్డ పోరంబోకులో సుప్రీంకోర్టు జీవో ప్రకారం రోడ్లు, ఇండ్లు నిర్మించకూడదు. సుప్రీంకోర్టు జీవోని లెక్క చేయకుండా స్థానిక నాయకులతో ఏఈ కుమ్మక్కై సుమారు రూ.30 లక్షలతో సిసి రోడ్డు నిర్మించి బిల్లు ఆమోదం చేసుకుని ప్రజాధనాన్ని బుక్కించారని ఆరోపణ చేశారు.అంతేకాక పంచాయితీలో కాలువలు సిసి రోడ్లు గవర్నమెంట్ జీవో కి విరుద్ధంగా నిర్మించి చాలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు.గత రెండు సంవత్సరాలలో పంచాయితీలో జంగిల్ తొలగించుటకు అనేక బిల్లు పెట్టి ప్రజాధనాన్ని నాయకులు ఇచ్చిన లంచంకు బానిసలై అధికారులు తప్పుడు బిల్లులు ఆమోదించడం అందువల్లనే సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగానన్నారు. పంచాయతీలో అనధికారంగా అనేక ఇల్లులు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. పంచాయితీలో సిసి రోడ్లు కాలువలు ఎన్ని వాటికి ఎంతెంత ఖర్చు పెట్టారు ఏ నిధులు కేటాయించరని సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలను కోరనన్నారు. అంతేకాక త్వరలోనే జిల్లా కలెక్టర్ ప్రజాధనం దుర్వినియోగంపై ఫిర్యాదు చేస్తానని తెలియజేశారు

# భీమిలి మండల తాహసిల్దార్ వారి కార్యాలయం ఎదురుగా ఎ.పి.టి.ఎఫ్. ధర్నా

భీమునిపట్నం, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎ. పి. టి. ఎఫ్. 257 పాత తాలూకా కేంద్రలో గురువారం స్థానిక మండల తహసీల్దార్ వారి కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. సి. పి. ఎస్. రద్దు చేయాలని, జి. ఓ. 117ను రద్దు చేయాలని, ఐ. ఆర్. 30% వెంటనే ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులపై బదాలయు%శీ%చిన అక్రమ పోలీస్ కేసులు ఎత్తియాలి. ఉద్యోగులు యొక్క పాత బకాయిలు చెల్లించాలని అంశాలతో వినతిపత్రం మండల తహసీల్దారికి టి. గోవింద్ కు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి. రఘు వర్మ, మాజీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకట పతిరాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి చంద్రకళ, పి.శ్రీనివాసరావు, భీమిలి మండలంసీనియర్ నాయకులు లచ్చుబుగత కనకేశ్వర రావు, దత్తి ఈశ్వరరావు, ఆనందపురం ఎ. పి. టి. ఎఫ్. అధ్యక్షులు కార్యదర్శి జి. గంగాదరుడు, పి. రమేష్, భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాల ఉపాధ్యాయులు పాలుగోన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



అనకాపల్లి, ఫిబ్రవరి 29, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికులు కోసం పెట్టిన సంక్షేమ బోర్డు ను తక్షణమే పునరుద్ధరణ చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి అనుభందం) అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏ వో. గంగాధర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ

**- ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)**

**జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్.**

మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో మన దివంగతముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ ఆదుకొనుట కార్మికులను కొరకు ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ కార్డులు పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారన్నారు. అయితే ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ పేరుతో కార్పొరేషన్లకు దారిన మళ్లించుకున్న నిధులను వెంటనే బోర్డు నందు జమ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును సరైన గాడిలో పెట్టి సక్రమంగా నడిపించి కార్మికులను ఆదుకోవాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే పరిష్కారం చేయాలని లక్ష్మణకోరారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు చిన్ని చిన్న, సిహెచ్ అప్పలనాయుడు, సిరా అప్పలరాజు, అల్లం శంకర్, బండారు వెంకటేష్, నర్సింగరావు పాల్గొన్నారు